# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

శుక్రవారం, జనవరి 24, 2025 | సంపుటి - 20 | సంచిక 115 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.









ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న

## భక్తజనం

**29వ తేదీన ఒక్కరోజే 10 కోట్ల మంది రానున్న భక్తులు**

**మౌనీ అమవాస్య సందర్భంగా ప్రత్యేకంగా 150 రైళ్లు**

లక్నో : ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా అంగరంగ వైభవంగా జరుగుతోంది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా.. ఈనెల 13వ తేదీన ప్రారంభం అయింది. మహా శివరాత్రి సందర్భంగా వచ్చే నెల 26వ తేదీతో ముగియనుంది. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. అయితే ఈ 45 రోజుల మహా కుంభమేళాలో భాగంగా ఈనెల 29వ తేదీన ప్రత్యేక రోజు అని చెబుతున్నారు. 2లో

## కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారం

**ఎపి పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారిస్తాం**

**సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ**

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. 2లో

## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

**రైతు మహా ధర్నాకు అనుమతి**


2

హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ భారీ రైతు మహా ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కాగా.. పోలీసులు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ రైతు మహా ధర్నాను నిర్వహించాలని.. ముందుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కాగా.. అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు.

# రూ. 1.32 లక్షల కోట్ల పెట్టుబడులు



## ఒకే రోజు మూడు కంపెనీల ద్వారా పెట్టుబడులు

## కంపెనీల ఏర్పాటుతో దాదాపు 46,000 ఉద్యోగావకాశాలు

## దావోస్‌లో తెలంగాణ సరికొత్త చరిత్ర



### పాత రికార్డులన్నీ బ్రేక్

**గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజు భారీ పెట్టుబడులను సమీకరించింది. ముఖ్యంగా 3 కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.**



హైదరాబాద్ : దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ 'సన్ పెట్రో కెమికల్స్' రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. 2లో

### తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టుబడి

**రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం**

**తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న దిగ్గజ సంస్థ**

పెట్టుబడుల వేటలో దావోస్‌లో సిఎం రేవంత్ బృందం బిజీగా ఉంది. వరుస భేటీలతో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు సాగుతున్నాయి. తాజాగా తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందు కొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్‌సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. 2

### హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్

**ముందుకొచ్చిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ**

**రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ**

**సిఎం రేవంత్, శ్రీధర్‌బాబుల సమక్షంలో ఒప్పందం**

తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అమెరికాకు చెందిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ కుదుర్చుకుంది. 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. 2

### సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

**డ్రైపోర్టు నిర్మించి మచిలీపట్నం అనుసంధానం చేయాలని నిర్ణయం**

తెలంగాణకు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, అధికారుల బృందం.. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆకర్షించే పనిలో పడింది. ఈ క్రమంలోనే దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

# కొత్తరేషన్‌కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి



హైదరాబాద్ : ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇప్పటికే అప్లై చేసుకున్న వారికి సంబంధించి రేషన్ కార్డు అర్హత కలిగిన వారి జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేరు లేని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే గ్రామ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం.. రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రభుత్వం సూచిస్తోంది. దీంతో గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. అయితే రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామ సభల్లో తీవ్ర గందరగోళం, ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. 10 ఏళ్ల పాటు రేషన్ కార్డుల జారీపై దృష్టి పెట్టలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 2లో

# తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

**చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్లకు నేషనల్ హైవేకు ఎంపీ రఘురందన్‌రావు హామీ**



హైదరాబాద్ : తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే అనేక మార్గాల్లో కొత్త రహదారులు మంజూరు చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న పలు జాతీయ రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ రహదారిని 4 నుంచి 6 వరుసలుగా విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి. 2లో



# విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

**హైదరాబాద్ మహా నగరం విశ్వ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని టాప్ సిటీల్లో హైదరాబాద్ కూడా ఒకటిగా నిలుస్తోంది. లండన్, న్యూయార్క్ వంటి ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రైసిటీలు ఉండగా.. నగర విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని కూడా నిర్మిస్తున్నారు.**

**త్వరలో గ్రేటర్‌లో కలవనున్న20మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు**

హైదరాబాద్ : దాదాపు 20 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోనుంది. ఇక నగర విస్తరణలో భాగంగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచాలని భావిస్తోంది. ఔటర్ రింగు రోడ్డు వరకూ జీహెచ్ఎంసీని విస్తరణపై దృష్టిపెట్టింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లనను గ్రేటర్‌లో కలపాలని భావిస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

మిగతా 2లో

# పటాన్‌చెరు కాంగ్రెస్‌లో వర్గవిభేదాలు

**పరస్పర దాడులపై పిసిసి ఆగ్రహం**

**విచారణకు ఆదేశించిన మహేశ్ కుమార్ గౌడ్**


2



# ఢిల్లీని డంపింగ్ యార్డులా మార్చిన ఆప్

**అక్రమ వలసదారులకు హారతి పట్టిన కేజ్రీవాల్**

**ఎన్నికల ప్రచారంలో యూపి సిఎం యోగి విమర్శలు**



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీని ఆప్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌లా మార్చేసిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. విదేశాల నుంచి అక్రమ వలసలను అడ్డుకోవడంలో విఫలమైందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో భాజపా ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నారు. వారికి అన్ని రకాల సౌకర్యాలను ఆప్ ప్రభుత్వం కల్పిస్తోంది. ఢిల్లీని డంపింగ్ యార్డ్‌లా చేసింది. యమునా నదిని మురికి కాలువగా మార్చింది. కుంభమేళా సందర్భంగా మంత్రులతో కలిసి ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానం ఆచరించా. ఇక్కడున్న యమునా నదిలో కేజ్రీవాల్ మునగగలరా..? దీనికి ఆయన నైతికంగా సమాధానం చెప్పాలి' అని సీఎం యోగి డిమాండ్ చేశారు. 'నొయిడా– గాజియాబాద్ రోడ్లకు ఢిల్లీలోని అధ్వాన రహదారులకు చాలా తేడా ఉంది. ఢిల్లీలో మురుగు పొంగి పొర్లిపోతోంది. మిగతా 2లో

# ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న భక్తజనం

మౌని అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు 10 కోట్ల మంది భక్తులు రానున్నట్లు యూపీ ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తోంది. ఇందుకోసం కోట్లాది మంది భక్తుల రానున్న నేపథ్యంలో అన్ని చర్యలు చేపట్టింది.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఈ మౌని అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం 150 ప్రత్యేక రైళ్ల నడిపేందుకు ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రయాగ్‌రాజ్‌లోని 9 స్టేషన్ల నుంచి అన్ని మార్గాల్లో ఈ స్పెషల్ రైళ్లు నడుస్తాయని అధికారులు బుధవారం వెల్లడించారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం కలర్ కోడ్‌తో రైల్వే టికెట్లు, వసతి ఏర్పాట్లను కూడా సిద్ధం చేయనున్నట్లు వివరించారు. మౌని అమావాస్య సందర్భంగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లతోపాటు అదనంగా 150 ప్రత్యేక రైళ్లను ఒకేరోజు నడపడం అసాధారణ విషయమని ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ పీఆర్వో అమిత్ మాలవీయ వెల్లడించారు. మౌని అమావాస్య నాడు 10 కోట్లమందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేయవచ్చని కుంభమేళా నిర్వాహకులు పేర్కొంటున్నారు. మరోవైపు.. యూపీ కేబినెట్ బుధవారం సమావేశం అయింది. ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలోనే సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో మంత్రులు సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సీఎం మీడియాకు వెల్లడించారు. అనంతరం మంత్రివర్గ సహచరులతో కలిసి యోగి ఆదిత్యనాథ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేశారు. మరోవైపు.. ఇప్పటిదాకా రికార్డు స్థాయిలో 9.25 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్ : ఈ క్రమంలోనే రవాణా రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు బిజినెస్‌మెన్‌లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే తమ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇప్పటికే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను.. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా మార్చేందుకు అందరు కలిసి కృషి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో డ్రైపోర్టును నిర్మిస్తామని దావోస్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రైపోర్టు నిర్మాణంతో తెలంగాణను వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు.. కొత్తగా డ్రై పోర్టును నిర్మించి.. సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో దాన్ని అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.

## కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారం

కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల విషయంలో గురువారం సర్వోన్నత న్యాయస్థానంలో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేయడంతో.. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. కృష్ణా ట్రైబ్యునల్‌కు సంబంధించి మూడు రాష్ట్రాల మధ్య పంపకాలు 2014కు ముందే పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాల వ్యవహారాన్ని తేల్చాలని 2023 అక్టోబరులో కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అంతకుముందే తెలంగాణ ప్రభుత్వం కృష్ణా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. తెలంగాణ భూ భాగంలోనే కృష్ణా నది ఎక్కువగా ప్రవహిస్తోందని.. అందుకని తెలంగాణకు కృష్ణా జలాల్లో 70 శాతం వాటా ఇవ్వాలని ట్రైబ్యునల్‌ను కోరింది. లేదంటే వ్యవహారం తేలే వరకు రెండు రాష్ట్రాలకు 50శాతం చొప్పున నీటి కేటాయింపులు చేయాలని ట్రైబ్యునల్‌లో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే మరోసారి కృష్ణా ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని ప్రస్తావించింది. ఫిబ్రవరి 19 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకుముందే తాము దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై వాదనలు విని తీర్పు ఇవ్వాలని ఏపీ కోరింది. అందుకు అనుగుణంగా స్పందించిన ధర్మాసనం.. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2 గంటలకు వాదనలు వింటామని తెలిపింది. ఆ మేరకు తెలుగు రాష్ట్రాలు, కేంద్రం సిద్ధంగా ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## ఢిల్లీని డంపింగ్ యార్డులా మార్చిన ఆప్

నీటి సమస్య కొరత దిల్లీ ప్రజలను వేధిస్తోంది. 24 గంటల విద్యుత్ సరఫరా చేయలేకపోతోంది. అంతేకాకుండా ప్రజల నుంచి మూడు రెట్లు ఛార్జీలు వసూలు చేస్తోంది. సోషల్ మీడియా, మీడియా సమావేశాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. అబద్ధాలు చెప్పడమే ఆప్ నేతలకు పని' అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాగా.. దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. దేశ రాజధానిలో హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ శాయశక్తుల ప్రయత్నిస్తోంది. మరోవైపు.. కాంగ్రెస్, భాజపా అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి.
మేయర్, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాస తీర్మానం

## పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

### నగరంలో పనులు ఆగిపోయాయన్న తలసాని

### కమిషన్ ఇలంబర్తిని కలసి వినతి పత్రం సమర్పణ

హైదరాబాద్ : మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానంపై శనివారం పార్టీ మీటింగ్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిశారు. కమిషనర్‌ను కలిసి హైదరాబాద్‌లోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై నేతలు వినతిపత్రం సమర్పించారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భేటీ అయ్యారు. కేవలం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను మాత్రమే ఛాంబర్ లోపలకు కమిషనర్ అనుమతించారు. ఛాంబర్ బయటనే బీఆర్ఎస్ కార్పొరేటర్లు వెయిట్ చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... నగరంలో ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. స్ట్రీట్ లైట్స్ ఎక్కడ వెలగట్లేదు, రోడ్లు సరిగ్గా లేవు అని చెప్పారు. ÷÷-ల ఓవర్లపై నిర్మాణాలు ఆగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది ఏ పనులు చేయకపోయినా తాము సైలెంట్‌గా ఉన్నాం.. ఇకనుంచి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. లక్షల సంఖ్యలో రేషన్ కార్డుల అప్లికేషన్లు వచ్చాయి.. దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులకు సంబంధించిన ప్రోటోకాల్‌ను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేలకు చెప్పకుండానే శంకుస్థాపనలు ఎలా చేస్తున్నారని నిలదీశారు. అధికారులు తమ ఫోన్లు ఎత్తడం లేదు.. తమ నెంబర్లు బ్లాక్ చేస్తున్నారని ఆరోపించారు. వైకుంఠ ధామాల నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయని చెప్పారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఇన్నిరోజులు తాము ఎలాంటి ఆందోళన చేయలేదని అన్నారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో తమ పార్టీ సభ్యులే మెజార్టీ సంఖ్యలో ఉన్నారు.. అయినా తమ సభ్యుల ప్రశ్నలు ఎందుకు పట్టించుకోవడం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

# రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులు

సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్‌కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణలో మరో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ అందుబాటులోకి రానుంది. రూ.10 వేల కోట్లతో దీనిని నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కంపెనీ 400 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అటు, రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్?డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్? వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో జేఎస్‌డబ్ల్యు డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జేఎస్‌డబ్ల్యు యూఏవీ లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. ఐటీ, ఫార్మాతో పాటు అన్ని రంగాల పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, ఈ ఒప్పందంతో రక్షణ రంగంలో కీలక ఆవిష్కరణలతో పాటు డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయి. దాదాపు 10 ప్రముఖ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా.. 46 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక నేటితో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగియనుండటంతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

## తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టుబడి

హైదరాబాద్ : ఈ పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్లను అమెజాన్ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మరోవైపు ఇన్ఫోసిస్ సీఎఫ్‌వో సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు. పోచారంలో ఐటీ క్యాంపస్ విస్తరణకు ఇన్ఫోసిస్ అంగీకారం తెలిపింది. రూ.750కోట్లతో మొదటి దశ విస్తరణ చేపడతామని ఆ సంస్థ తెలిపింది. దీంతో కొత్తగా 17వేల ఉద్యోగాలు రానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దావోస్ వేదికగా తెలంగాణలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఎంవోయూ చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో 300 మెగావాట్ల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్ ప్రెసిడెంట్ అహుజాతో జరిగిన భేటీలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ ఎంవోయూ చేసుకున్నారు. హైదరాబాద్‌లో రూ.4,500 కోట్ల పెట్టుబడులకు బ్లాక్‌స్టోన్ ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.అమెరికా సంస్థ ఉర్స్ క్లస్టర్స్ తెలంగాణలో రూ.5 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం చేసుకుంది. మంత్రి శ్రీధర్ బాబుతో ఉర్స్ క్లస్టర్స్ సీవోవో సతీశ్, సీఆర్వో ఎరిక్ వార్నర్ భేటీ అయ్యారు. ఈ సంస్థ హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మైత్రా ఎనర్జీ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో మైత్రా గ్రూప్ డైరెక్టర్ గిరీశ్ గెల్లి భేటీ అయ్యారు. రూ.7వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి మైత్రా గ్రూప్ ఎంవోయూ చేసుకుంది. హైదరాబాద్‌లో 6.9 గిగావాట్ల సోలార్స్ సెల్స్, మాడ్యూల్స్ యూనిట్ ఏర్పాటుకు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. మరో 6.9 గి.వా. సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. మైత్రా ఎనర్జీ ప్రాజెక్టులతో సుమారు 2,500 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

## కొత్తరేషన్‌కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి

ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తోందని చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్, మానకొండూరులో నిర్వహించిన గ్రామసభలకు హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ దుకాణాల్లో ఇక నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తేల్చి చెప్పారు. అయితే రేషన్ కార్డు రాని వారు అధైర్యపడొద్దని.. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు రాలేదని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పేదలందరికీ రేషన్ కార్డులు ఇస్తామని.. ప్రతిపక్షాలు ఆరోపణలను ఎవరూ పట్టించుకోవద్దని చెప్పారు.ప్రజాపాలన సందర్భంగా వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన గ్రామసభలు.. ఈనెల 24వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అయితే ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా.. అందులో పేరు లేకపోతే ఈ గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవాలని ప్రభుత్వం చెప్పడంతో.. ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు.

## తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

మరికొన్ని ప్రాంతాల మధ్య కొత్తగా రహదారులు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రహదారులు నిర్మిస్తుండగా.. మరికొన్ని రోడ్లను కేంద్రం నిర్మిస్తోంది. తాజాగా తెలంగాణలో మరో నేషనల్ హైవే నిర్మాణంపై కీలక హామీ వచ్చింది. చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్ల వరకు నేషనల్ హైవే నిర్మించాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతులు కూడా సమర్పించారు. తాజాగా.. ఆ నేషనల్ హైవేపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నిర్మాణం విషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. స్థానిక ప్రజల ఆంకాంక్షల మేరకు రోడ్డు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పలువురు ఈ విషయంపై ఎంపీకి వినతిపత్రం అందించారు. చేగుంట -%సిరిసిల్ల మధ్య నేషనల్ హైవే చేపడితే రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడకు ఈజీగా చేరుకోవచ్చునని అన్నారు. వేములవాడ- హైదరాబాద్ మధ్య కూడా దూరం తగ్గుతుందని చెప్పారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈ రహదారి అంశాన్ని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నేషనల్ హైవే మంజూరుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రహదారి నిర్మాణంపై చర్చిస్తానని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. కాగా, ఎంపీ ప్రకటనతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్లుగా ఈ రహదారి నిర్మాణం కోసం పోరాడుతున్నామని చెప్పారు. త్వరితగతిన రహదారి మంజూరైతే.. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని అంటున్నారు.

## పటాన్‌చెరు కాంగ్రెస్‌లో వర్గవిభేదాలు

హైదరాబాద్ : పఠాన్ చెరు కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు భగ్గుమన్న వేళ పిసిసి దీనిపై సీరియస్‌గా స్పందించింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీసుపై నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరులు దాడి చేయడం ఇరు వర్గాల మధ్య అగ్గి రాజేసింది. నేతల మధ్య వర్గ పోరు ప్రభుత్వానికి ఇబ్బందిగా మారడంతో పఠాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్‌లో జరుగుతోన్న పరిణామాలపై టీపీసీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో పటాన్ చెరు కాంగ్రెస్‌లో చోటు చేసుకున్న ఘటనపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డిల కమిటీ సభ్యులుగా నియమించిన టీపీసీసీ.. పఠాన్ చెరు ఘటనపై విచారణ జరిపి పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కాగా.. పఠాన్ చెరు కాంగ్రెస్?లో వర్గ విభేదాలు తారాస్థాయికు చేరుకున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మధ్య వర్గ పోరు మరింత ముదిరింది. ఎమ్మెల్యే గూడెం అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని.. కాంగ్రెస్ నేతలపైన దాడులు చేయిస్తున్నారని గురువారం కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరులు నియోజకవర్గంలో ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చేసుకుంది. ఇదిలా ఉండగానే.. కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరులు పఠాన్ చెరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ముట్టడించారు. ఎమ్మె?ల్యే క్యాంఫ్ ఆఫీసులో ఫర్నీచర్ ధ్వంసం చేయడంతో పాటు కుర్చీలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ÷ర్ అయ్యారు. కాట శ్రీనివాస్ గౌడ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి.. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని హై కమాండ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కాట, గూడెం మధ్య వర్గ పోరు తీవ్ర స్థాయికి చేరడంతో పఠాన్ చెరు నియోజకవర్గ పరిణామాలపై కాంగ్రెస్ విచారణకు ఆదేశించింది.

## జమ్ముకశ్మీర్‌లో మరణాలకు కారణం అదే : కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ : జమ్ము కశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో అంతుచిక్కని మరణాలు సంభవిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే నెలన్నర రోజుల వ్యవధిలోనే మొత్తంగా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ మరణాలకు కారణం ఏంటో తెలుసుకునేందుకు అటు రాష్ట్ర ఆరోగ్యశాఖతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టింది. కానీ ఇప్పటి వరకు ఎలాంటి కారణాలను కనుక్కోలేకపోయింది. అయితే తాజాగా దీనిపై కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందించారు. రాజౌరీ మిస్టరీ మరణాల వెనుక ఉన్న అసలు కారణాన్ని వెల్లడించారు. రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో గతేడాది డిసెంబర్ నెల 7వ తేదీన ఓ కుటుంబం సహపంక్తి భోజనాలు చేసింది. అయితే తిన్న వెంటనే ఏడుగురు అస్వస్థతకు గురయ్యారు. విషయం గుర్తించిన కుటుంబ సభ్యులు వారిని ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఇది జరిగిన మరో 5 రోజులకే రెండో సంఘటన చోటు చేసుకుంది. డిసెంబర్ 12వ తేదీ రోజు మరో కుటుంబం సహపంక్తి భోజనాలు చేయగా.. తొమ్మిది మంది అస్వస్థతకు గురయ్యారు. అందులో ముగ్గురు చనిపోగా.. ఆరుగురు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన జరిగిన మరో నెల రోజులకు అంటే జనవరి 12వ తేదీన మరో కుటుంబంలోనూ ఇలాంటిదే జరిగింది. సహపంక్తి భోజనం చేయగా.. మొత్తం పది మంత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇందులో ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఇలా 45 రోజుల వ్యవధిలోనే మొత్తంగా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. 38 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీటన్నిటినీ గుర్తించిన రాష్ట్ర సర్కారు రంగంలోకి దిగి.. బాధితుల నుంచి నమూనాలను సేకరించి దేశంలోని అనేక ల్యాబ్‌లకు పంపించింది. కేంద్ర ప్రభుత్వం కూడా మిస్టరీ మరణాల వెనుక ఉన్న కారణం తెలుసుకునేందుకు అనేక చర్యలు చేపట్టింది. కానీ ఇప్పటి వరకు ఇందుకు సంబంధించి ఎలాంటి వివరాలను వెల్లడించలేదు. అంటే మరణాలకు అసలు కారణం ఏంటనేదాన్ని తెలుపలేదు. కానీ తాజాగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఈ మిస్టరీ మరణాల వెనుక ఉన్న కారణాలు గురించి తెలిపారు. కుట్ర కోణంలో కూడా కేసును దర్యాప్తు చేస్తున్నామన్నారు. అయితే ఎవరైనా కావాలనే ఈ మూడు కుటుంబాలు తిన్న ఆహార పదార్థాల్లో విషం కలిపి ఉంటే తామస్సలే ఊరుకోమని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే మరో 10 రోజుల్లో ఈ మిస్టరీ మరణాల వెనుక ఉన్న పూర్తి కోణం ఏంటనేది తెలుస్తుందని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదు : హరీశ్‌రావు

హైదరాబాద్ : వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. పెన్షన్లలో కోతలు విధించడమంటే.. వారి నోటికాడి బుక్కను లాగేసుకోవడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీలో కొడుకు ఇంటి పన్ను కట్టలేదని తల్లి వృద్ధాప్య పెన్షన్‌లో కోత విధించిన ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. కొడుకు ఇంటి పన్ను కట్టకుంటే, తల్లికి వచ్చే వృద్దాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయి. పింఛన్ డబ్బులను కూడా ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే, ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది ఎట్ల? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.అధికారంలోకి వస్తే ప్రతి నెలా రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు వచ్చే రూ. 2 వేల పింఛన్‌ను గుంజుకోవడం దుర్మార్గమైన చర్య అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒకవైపు లబ్ధిదారుల్లో కోత విధిస్తూ, మరో వైపు చేతికందిన పింఛన్‌ను ఇంటి పన్ను బకాయిలో జమ చేయడం శోచనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్

టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహుజాతో సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహుజా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని సచిత్ అన్నారు. అలాగే.. హైదరాబాద్‌లో 5000 కోట్ల పెట్టుబడులకు అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ ముందుకొచ్చింది. ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఉర్సా క్లస్టర్ స్థాపించనుంది. ఒప్పందంపై ఉర్సా క్లస్టర్ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ సంతకం చేశారు. అలాగే హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. బ్లాక్ స్టోన్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను బ్లాక్ స్టోన్ ఏర్పాటు చేయనుంది. ఏఐ ఆధారిత సేవలను డాటా సెంటర్ అందించనుంది. కాగా.. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగింది.

## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

దీంతో బీఆర్ఎస్ వర్గాలు తెలంగాణ హైకోర్టుకు ఎక్కారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఈనెల 28వ తేదీన రైతు మహా ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్‌కు అనుమతులు ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ వర్గాలు సంతోషంలో ఉన్నాయి. ఈనెల 28వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు మహా ధర్నా నిర్వహించుకోవచ్చని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఈ రైతు మహా ధర్నాకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఇతర నాయకులు హాజరు కానున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మొదట.. ఈనెల 21వ తేదీన ఈ రైతు మహాధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా.. అందుకు పోలీసులు అనుమతించలేదు. అయితే జిల్లాల్లో ప్రస్తుతం గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ నల్గొండ జిల్లా పోలీసులు ఈ రైతు మహా ధర్నాకు అనుమతి నిరాకరించారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు.. ఈ రైతు మహా ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

ఇప్పటికే మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమచారం. జీహెచ్ఎంసీ కాకుండా ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పోలిస్తే అభివృద్ధిలో ఇవి వెనుకబడ్డాయి. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఓఆర్ఆర్ వరకూ ఒకేవిధంగా అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

## ట్రంప్ ఆర్డర్‌తో గందరగోళం

### పిబ్రవరి 20కి ముందే పిల్లను కనాలన్న ఆత్రుత

వాషింగ్టన్ : రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌తో విదేశీయులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా అధ్యక్ష పగ్గాలను చేపట్టిన మొదటిరోజే వందకుపైగా కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశాడు. వీటిలో ముఖ్యమైనది.. జన్మతః పౌరసత్వం రద్దు కూడా ఉంది. ఈ క్రమంలో గర్భిణులు ఇప్పుడు ఫిబ్రవరి 20కి ముందే సిజేరియన్ ద్వారా పిల్లలను కనాలని చూస్తున్నారు. అమెరికాకు వలస వెళ్లిన వారు ఆ గడ్డపై పిల్లలకు జన్మనిస్తే.. ఆ చిన్నారులకు అక్కడి పౌరసత్వం లభించేది. ఆ చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఈ నెల 20తేదీన ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్.. అదే రోజు వలసదారుల సిటిజెన్‌షిప్ రద్దు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. సంతకం చేసిన 30 రోజుల్లో ఇది అమల్లోకి వస్తుంది. అందుకు గడువు.. వచ్చే నెల ఫిబ్రవరి 20. అంటే ఫిబ్రవరి 19 వరకు యుఎస్‌లో జన్మించిన పిల్లలు మాత్రమే అమెరికన్ పౌరులుగా ఉంటారు. ఆ గడువు దాటితే ట్రంప్ ఆదేశాల ప్రకారం విదేశీయులు అమెరికా గడ్డపై పిల్లలకు జన్మనిచ్చినా అక్కడి పౌరసత్వం రాదు. ఈ క్రమంలో ఎనిమిది.. తొమ్మిది నెలల్లో ఉన్న గర్భిణీలు తమకు సిజేరియన్ చేయండి బాబోయ్ అంటూ అక్కడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. అలా ఆసుపత్రులకు వస్తున్న వారిలో భారతీయ జంటలే ఎక్కువున్నట్లు అక్కడి వైద్యులు చెప్తున్నారు. కొన్ని జంటలైతే ఏడో నెలలోనూ తమకు సిజేరియన్ చేయమని హాస్పిటళ్లకు వెళ్తున్నారట. ఏడో నెలలో సిజేరియన్ బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని చెప్తున్నప్పటికీ, కొన్ని జంటలు తమను కన్విన్స్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని న్యూజెర్సీకి చెందిన ఓ డాక్టర్ మీడియాకు తెలిపారు.

# ఎన్నికల కోసం చేపట్టిన గ్రామ సభలు కాదు
# ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సభలు



**ధర్మపురి, జనవరి 23, (ది క్రైమ్ న్యూస్):** ఇవి ఎన్నికల కోసం చేపట్టిన గ్రామ సభలు కాదని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సభలు మాత్రమే అని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం అభ్యంతరాలు మరియు దరఖాస్తుల స్వీకరణ కొరకు గురువారం రోజున ధర్మపురి పట్టణంలోని 13,15 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో ఏ ఒక్క అధికారి వచ్చి రేషన్ కార్డులను ఇస్తామని, ఇళ్లను ఇస్తామని మిటింగ్ పెట్టి ఒక్క దరఖాస్తు తీసుకోలేదని, సిఎం రేవంత్ రెడ్డి మార్పు కోరుకోనీ అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందివ్వాలని గ్రామ గ్రామాన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అర్హులైన వారికి సంక్షేమ ఫలాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిన్నటీ రోజున ఉత్తం కుమార్ రెడ్డి జైన గ్రామానికి వచ్చినప్పుడు కూడా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదవారికి ఇవ్వాలని కోరడం జరిగిందనీ, ఇప్పుడు ప్రకటించింది ఫైనల్ లిస్ట్ కాదనీ, లిస్టులో పేరు రానీ వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, మరల గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని, మున్సిపల్ కార్యాలయంలో కూడా దీని కొరకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, అక్కడ కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఎన్నికల కోసం చేపట్టే గ్రామ సభలు ఇవి కాదని, కేవలం ప్రజల కోసం ఏర్పాటు చేసిన సభలు మాత్రమే అని తెలిపారు. నా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రేషన్ కార్డుల జారీ విషయంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కి చెప్పడం జరిగిందని, గత పాలకుల నిర్వాకం వలన తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రాంత ప్రజానికానికి నీటి విషయంలో శాశ్వత పరిష్కారం చూపలేదని, రోడ్లు, డ్రైనేజీలు విషయంలో కూడా ఇటీవలె టి యు ఎఫ్ ఐ డి సి గ్రాంట్ కింద నిధులను కేటాయించడం జరిగిందనీ వాటికి కూడా శంకుస్థాపనలు చేయడం జరిగిందని, గోదావరిలో మురుగు నీరు కలవకుండా ఒక సివరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా సిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురి లో ఒక రెవెన్యూ డివిజన్, బస్ డిపో, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ధర్మపురి ప్రజల అభివృదికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైఎస్ చైర్మన్, కౌన్సిలర్ లు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**ధర్మపురి, జనవరి 23, (ది క్రైమ్ న్యూస్):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను పట్టణ బీజేపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో పట్టణ నడి కూడలి నంది చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో అగ్రగన్యుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలుపెరగని పోరాటంతో ఓటమెరుగని నాయకుడని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కి జయంతి కానీ వర్ధంతి లేని గొప్ప నాయకుడు చంద్రబోస్ అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. స్వాతంత్ర సంగ్రామంలో తన విరోచిత పోరాటంతో బ్రిటిష్ పాలకుల పాలిట సింహ స్వప్నమై భారతీయుల స్వేచ్ఛ కాంక్షను అందించిన గొప్ప నాయకుడు దేశ స్వాతంత్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు అని వారి సేవలను కొనీయాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ మాజీ అధ్యక్షులు బేజ్జరపు లవన్ కుమార్, సీనియర్ నాయకులు నలమాస వైకుంఠం, దివిట్టి శ్రీధర్, తీర్మందస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్, ఆనందాస్ నవీన్, కాశిట్టి హరీష్, అప్పం శ్రీనివాస్, బుచ్చి, గణేష్, మహేష్, వినయ్, మనోజ్, సందీప్, శశి, రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

- పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య
- ఫిబ్రవరి 1, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి
- విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లను తహసిల్దారులు వెంటనే జారీ చేయాలి
- మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 18005985459 ను సంప్రదించాలి
- గురుకులాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పై సమీక్ష నిర్వహించిన ఆర్డిఓ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని , ఫిబ్రవరి 1, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య తెలిపారు.గురువారం గౌరవ జిల్లా కలెక్టరు గారి ఆదేశాల క్రమం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆర్డిఓ బి. గంగయ్య గురుకులాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్ ఖమ్మం పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్స్ లలో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించి నట్లు తెలిపారు.పెద్దపల్లి డివిజన్ పరిధిలోని 11 గురుకులాల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు వచ్చే విధంగా పాఠశాలల్లోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆర్డిఓ తెలిపారు. ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికెట్లను విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే అందించే విధంగా తహసిల్దారులు పనిచేయాలని సూచించారు. ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు  ను పరిశీలించాలని అన్నారు. గురుకులల్లో ప్రవేశాలకు సంబంధించి కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని, మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 18005985459 ను సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశంలో గురుకులాల జిల్లా ఇంఛార్జి అధికారి, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి మెగా వైద్య శిబిరం

**- ఆలయ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి**




**ధర్మారం, జనవరి 23 (ది క్రైమ్ న్యూస్):** ఆలయ ఫౌండేషన్ ద్వారా కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు కంటి ఆపరేషన్ లు చేస్తున్నారు ధర్మారం మండలంలోని మల్లాపూర్ గ్రామం ఎక్స్ రోడ్ వద్ద రైతు వేదికలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఆలయ ఫౌండేషన్ ధర్మారం మండలం ఇన్చార్జి మామిడి శెట్టి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి పరీక్ష మేఘా వైద్య శిబిరం ఈ నెల 25 న శనివారం రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని దీనిని చుట్టు పక్కల ఉన్న పత్తిపాక నర్సింగాపూర్ బంజేరుపల్లి కమ్మరా?న్ పేట్ గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మామిడి శెట్టి శ్రీనివాస్ కోరారు. ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి డాక్టర్లు కంటి పరీక్షలు చేసి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు కంటి ఆపరేషన్ చేయటం జరుగుతుందని తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**మహాదేవపూర్ జనవరి 23 ( ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన షేక్ రహీం చికెన్ సెంటర్లో పని చేస్తూ వారి ఇంటిని పోషించుకునేవాడు వారి తండ్రి కూడా కూలీ పనికి వెళ్తే గాని వారి ఇల్లు గడవని పరిస్థితి రహీం గత మూడు రోజుల క్రితం మహారాష్ట్ర లోని సిర్వంచ ఉర్సుకు వెళ్లి తిరిగి రాత్రి మహాదేవపూర్ వస్తుండగా బైకు అదుపుతప్పి కింద పడిపోవడతో రహీం తలకు బలమైన గాయలు తలగడంతో హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది వారి తల్లిదండ్రులకు రహీం ఒక్కడే కొడుకు కావడంతో వారి నిరుపేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి రహీం పార్థివదేహానికి నమస్కరించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000,వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు ఈకార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కూడా పాల్గొన్నారు.

## ఆటల, పోటీలు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి





**మహాదేవపూర్ జనవరి 23 (ది క్రైమ్ న్యూస్):** మహదేవపూర్ మండలంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో 26వ తేదీ రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలను తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సమావేశంలో స్కూల్ యాజమాన్యంతో పాటు పి ఎస్ సి ఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ,మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, సీనియర్ నాయకులు వామన్ రావు,రాఘవేంద్ర సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బడ్జెట్ ప్రజల ఆకాంక్షలు అందుకునేనా ?

మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఫిబ్రవరి1న బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు సిద్దంగా ఉన్నారు. ఎప్పటిలాగే ఈ సారి బడ్జెట్ సమావేశాలు ఉంటాయా లేక మరేమైనా అద్భుతాలు ఉంటాయా అన్నది ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇన్‌కమ్ ట్యాక్స్, జీఎస్టీ, నిరుద్యోగం, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటివి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమలంఠ అధికార, విపక్షాలు బాధ్యతగా ముందుకు సాగాల్సిన సమయమిది. పార్లమెంట్ అనగానే విమర్శలు, ప్రతి విమర్శలతో కాలయాపన చేయడం, వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం సరికాదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాల మేరకు ప్రతిపక్షాలు ఆయా అంశాలపై చర్చలు జరిగి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నాలు చేయాలి. పార్లమెంటులో ఒకకో సమస్యపై చర్చకు ఒక్కో విధానం ఉంది. అంతేతప్ప తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా విపక్షం వ్యవహరించరాదు. ఇక అధికార పక్షం కూడా తామంతా గత పదేళ్లుగా బ్రహ్మాండంగా పనిచేశామని, భారత్‌ను ఉద్దరించామన్న ధోరణి నుంచి బయటపడాలి. ప్రజలు ఏం కోనుకుంటున్నారో గుర్తించాలి. అంతర్గత చర్చలకు అవకాశం ఇవ్వాలి. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతున్నా..ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ది అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం బలంగా ఉంది. పేదల అభివృద్ది అటేనే దేశ అభివృద్ది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ది చెందుతోందంటే పేదలు బాగుపడాలి. కానీ పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ది చెందిందో చర్చించాలి. ధరల పెరుగుదలను చూస్తుంటే ప్రభుత్వాలు ఎంత అధ్వాన్నంగా పాలన చేస్తున్నాయో గమనించాలి. నిత్యావసర ధరలు, ఔషధాల ధరలు అడ్డదిడ్డంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పడం కన్నా, గ్రామాలకు వెళ్లి నిరూపించాలి. ఎంపిలు దూదూ బసవన్నల్లాగా తలూపకుండా సమస్యల పై చర్చించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందుకే బడ్జెట్‌లో విస్తృత చర్చ జరగాలి. అలాగే సామాన్యులు బతకడమెలా అన్నది పాలకులు ఆలోచించినప్పుడే దేశ ఆర్థికవృద్ది సాధ్యం కాగలదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగి నప్పుడే నిజమైన అభివృద్దికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించ బోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొంటూ..రాజకీయ పబ్బం గడుపుతున్నారు. విజన్ డాక్యుమెంట్ పేరుతో ఇంకెంతోకాలం వంచించలేదు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ది చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్న వారు అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్దంచేయాలి. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ది జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ మోతలను సంస్కరించాలను కోవడం లేదు. ఆదాయపన్నును పరిశీలించడం లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో చర్చించాలి. కేవలం లెక్కలు చెప్పి బుకాయించడం కుదరదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించాలి. అధికారులు వేసే లెక్కలను తలూపడం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలను చర్చించినప్పుడే వికసిత భారత్ సాధ్యం కాగలదు. జిఎస్టీ వసూళ్ల నెలకు లక్షా 40 వేల కోట్ల నుంచి లక్షా 70వేల కోట్ల వరకు చూసి మురిసిపోతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించినా, జిఎస్టీ లాంటి పన్నులు మోత మోగిస్తున్న తీరు ప్రజల దివాళాను సూచిస్తోంది. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో జీవిస్తున్నారు. మంచి రోజులు వస్తాయన్న నమ్మకంతో బతుకుతున్నారు. అలాంటి వారికి బడ్జెట్ స్వాంతన కావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావాలి. బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఇవన్నీ కూడా బడ్జెట్ పద్దుల్లో చర్చించాల్సి ఉంది. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఏసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. అప్పుడే సామాన్యులకు అండగా ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలుగుతుంది.

# ఇంటికలను దెబ్బతీస్తున్న ప్రభుత్వాలు



**జిఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల మోతతో కుదేలు**

**ధరల ప్రభావంతో అమాంతంగా పెరుగుదల**

హైదరాబాద్ : ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఊరూవాడా ప్రచారం జోరుగా సాగుతోంది. ఏడాదైనా దీనికి సంబంధించి పక్కా కార్యాచరణ జరగేలదు. గ్రామాల్లోమాత్రం కాంగ్రెస్ నేతలు ఊదరగొడుతున్నారు. పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా ఎంతమందికి ఇందరమ్మ ఇళ్లు కట్టిస్తారు. మిగతా పేదవారి పరిస్తితి ఏంటన్నది పాలకులు ఆలోచించడం లేదు. ప్రజలపై రకరకాల పన్నులతో పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒకప్పుడు మధ్యతరగతి వారు సునాయాసంగా ఓ ఫ్లాట్ కొనుక్కోగలిగేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ది అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 12 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో రుణం తీసుకుంటే..అదనంగా ప్రభుత్వానికి మరో 50వేలు అప్పనంగా చెల్లించాల్సి వస్తోంది. గత కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన భిక్ష ఇది. ఇలాంటి అడ్డగోలు విధానాలను ప్రభుత్వాలు సమీక్షించాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందని అంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. రుణాలు పొందేవారిపై వడ్డీల భారం పెరుగుతోంది. జిఎస్టీ వల్ల మరింత భారం పడుతోంది. దీనికితోడు ఇల్లు కొనాలనుకుంటున్న వారిపై రాష్ట్రంలో కూడా పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పడుతున్నాయి. వీటికి తోడు స్టీలు, సిమెంట్, లేబర్ ఛార్జీలు, ఇతరత్రా మెటీరియల్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇవన్నీ సమీక్షించాలి. అప్పుడే మధ్యతరగతి వారు సొంతంగా ఇల్లు కొనుక్కోగలరు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రయత్నం

**టిడిపి ప్రయత్నాలు ఫలించేనా ?**



అమరావతి : ఎన్టీఆర్‌కు భారతరత్ కోసం ఇప్పుడుమరోమారు టిడిపి గట్టిగా పట్టబట్టే అవకాశం ఉంది. ఎందరికో భారతరత్న వస్తున్నా..ఎన్టీఆర్‌కు దక్కడం లేదు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, బీహార్ తొలి సీఎం శ్రీకృష్ణ సింగ్, బీపీ మండల్, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రిపబ్లిక్ డేకి ముందు లేదా ఆ తర్వాత దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికల ఉండటంతో.. ఆ తర్వాత భారతరత్న పురస్కారాలను ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

# కాంగ్రెస్‌లో ముసలం

**పటాన్‌చెరులో రోడ్డున పడ్డ కాంగ్రెస్ నాయకులు**

**చిచ్చురేపిన మహిపాల్ కామెంట్స్**

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్‌లో ముసలం మొదలైంది. పటాన్ చెరు కాంగ్రెస్ నేతలు రోడ్డున పడి కొట్టుకున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఓ వర్గం రోడ్డు ఎక్కి సేవ్ కాంగ్రెస్ అంటూ నినాదాలు అందుకుంది. పాత కొత్త కాంగ్రెస్ నేతల మధ్య పొసగడం లేదని అధినాయక్వం కలుగుజేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన కామెంట్స్ కాంగ్రెస్ చిచ్చు పెట్టాయి. ఎప్పటి నుంచో కాంగ్రెస్‌లో ఉన్న నేతలకు వ్యతిరేకంగా విమర్సలు చేయడం ప్రస్తుతం వివాదానికి కారణమైంది. ఆయన కామెంట్స్‌కు వ్యతిరేకంగా ప్రత్యర్థులు ధర్నాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చి తమపై పెత్తనం చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారినప్పటి నుంచి పాత కాంగ్రెస్ నేతలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అనేక రకాలుగా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి అదే స్థాయిలో ఎమ్మెల్యే వర్గం నుంచి కూడా విమర్శలు వచ్చాయి. ఎమ్మెల్యేగా తన పనులకు అడ్డంకిగా మారుతున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య వివాదం మరింత ముదిరింది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్‌కి అసలు పడటం లేదు. బీఆర్ఎస్‌లో తిరుగాబుట జెండా ఎగరేసి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారినప్పటి నుంచి మహిపాల్ రెడ్డి పెత్తనం ఎక్కువైపోయిందని శ్రీనివాస్ గౌడ్ వర్గీయులు దుమ్మెత్తి పోస్తున్నారు. వీళ్లకు తోడు నీలం మధు కూడా వంతపాడుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు వేధించారని ఇప్పుడు అదే పంథా సాగిస్తున్నారని మండిపడుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా చెప్పుకొని మహిపాల్ రెడ్డి ఆఫీస్‌లో సీఎం ఫొటో లేదని ఇంకా కేసీఆర్ ఫొటో ఉందని ఆరోపించారు కాట శ్రీనివాస్ వర్గీయులు. ఆయన కార్యాలయంలోకి వెళ్లి కేసీఆర్ ఫొటో తీసేసి రేవంత్ ఫొటో పెట్టారు. ఈ టైంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. మరికొందరు ఫర్నీచర్‌ను కూడా రోడ్డుపైకి తీసుకొచ్చి ధ్వంసం చేశారు. పటాన్ చెరు కాంగ్రెస్‌లో జరుగుతున్న రగడపై అధినాయకత్వం జోక్యం చేసుకోవాలని శ్రీనివాస్, నీలం మధు వర్గీయులు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు ఎక్కిన ఈ ఇద్దరి నేతల అనుచరులు సేవ్ కాంగ్రెస్ – సేవ్ పటాన్ చెరు అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ కాంగ్రెస్ నేతల ధర్నాతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకొని అక్కడి వారందర్నీ తరలించారు. ముందస్తుగా అక్కడ భారీగా సిబ్బందిని మోహరించారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు**


అమరావతి :ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సరస్వతీ భూముల్లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న అధికారుల నివేదికతో చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూముల రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసింది. వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాల అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్‌ను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలతో అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, పల్నాడు జిల్లా జగన్ కుటుంబానికి సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూములు కేటాయించారు. చెన్నయపాలెం, వేమవరం, పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో మొత్తం 1,250 ఎకరాలు రైతుల నుంచి సరస్వతీ పవర్ ప్లాంట్ యాజమాన్యం కొనుగోలు చేసింది. అయితే, అప్పటి నుంచి ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయలేదని స్థానికులు ఆరోపించారు. ఇదే భూముల్లో అటవీ శాఖ భూములు కూడా ఉన్నాయన్న వివాదంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పర్యటించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం సదరు భూముల్లో పూర్తి స్థాయి సర్వే చేపట్టింది. ఈ భూములు రద్దు కోరుతూ నివేదిక ఇవ్వడంతో సరస్వతి పవర్ ప్లాంట్స్ భూమిలోని అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు.

## ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా?

అమరావతి : ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తుస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉంది.కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. దీంతొ కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీ విరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991వ బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు.

# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!

సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే%ా% తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు.



ఆధ్యాత్మికం

# ప్రజలను పట్టించుకోని గత బిఆర్ఎస్ పాలన

- ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి
- ఓదెల మండలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.
- కొలనూరులో సింగిల్ విండో సొసైటీ ఏర్పాటు
- ఓదెల ప్రభుత్వ ఆసుపత్రి 24 గంటల వైద్య సదుపాయం .
- పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోకుండా అధికారం నిర్వహించారు..
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు

**పెద్దపల్లి, జనవరి 23 ( ది క్రైమ్ న్యూస్ ):** ఓదెల మండలంలో గురువారం రోజున శానగొండ, ఓదెల, కనగర్తి,పోత్కపల్లి కొలనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల అమలు కార్యక్రమంలో గ్రామ సభలకు ముఖ్యఅతిధిగాస్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు హాజరైయారు అనంతరం వారు మాట్లాడుతూప్రభుత్వం తలపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అమలులో అర్హులైన ప్రజలందరికీ న్యాయం జరుగుతున్నాయని ఎవరి వద్దకు పైరవీలకు వెళ్లవద్దని సంక్షేమ పథకాలు ఎవరికి డబ్బులు ఇచ్చినా తీసుకున్న తాను కచ్చితంగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వర్తిస్తుందని రేషన్ కార్డులు కచ్చితంగా వస్తాయని, ఆయన వినిపించారు. పోత్కపల్లిలో త్రాగినీటి సమస్యను తొందర్లోనే తీరుస్తానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. మండలంలోని అతి ముఖ్య గ్రామమైన కొలనూరుకు తొందర్లోనే సింగిల్ విండో సొసైటీని ఏర్పాటు చేస్తానని మండలాల ఏర్పాటులో భాగంగా సమయం వచ్చినప్పుడు మండలం కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా కొలనూరు గ్రామస్తులకు వివరించారు. మండల కేంద్రం ఓదెలలో ప్రభుత్వ ఆసుపత్రిని 24 గంటల వైద్య సదుపాయం కోసం చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిక్కచ్చిగా వ్యవహరిస్తుందని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్యాలను ప్రజలు ఖండించాలని సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కణార్తి గ్రామ సభకు మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్, పెద్దపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల సరూప, స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆల సుమన్ రెడ్డి, తాసిల్దారు యాకన్న, ఎంపీడీవో తిరుపతి, ఎంపీఓ షబ్బీర్, భాష భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి,బైరి రవి, చీకట్ల మొండయ్య,ఆకుల మహేందర్, రెడ్డి రజినీకాంత్, రాహుల్,ఢిల్లీ శంకర్, గోపతి సది, బోడగుంట శంకర్,అంబాల కొమురయ్య, వంగ శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి అరుణ్ మండల ప్రభుత్వ యంత్రాంగం ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# కర్ర కాల్చి వాత పెట్టిన కనగర్తి

- గ్రామ సభలో ఎదురు తిరిగిన జనం
- గర్జిస్తున్న జనగళం - నిలదీస్తున్న ప్రజలు....
- సమాధానం లేని అధికారులు



**ఓదెల (ది క్రైమ్ న్యూస్) జనవరి 23:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో గ్రామ సభ రసాభాసగా సాగింది. ప్రశ్నల వర్షంతో జనం అధికారులను ముంచెత్తడంతో దిక్కుతోచక మౌనం వహించక తప్పలేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను పక్కదారి పట్టించడానికే ఈ గ్రామ సభలు అంటూ ఎదురు తిరిగారు. ప్రజా పాలన పేరుతో ఇంతకుముందు తీసుకున్న దరఖాస్తులు ఏమయ్యాయి అని... మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం ఏముందని జనం అధికారులను ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొదలైన అనేక పథకాలకు లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు అంటూ, ఎంపిక చేసింది ఎవరు అంటూ ప్రజలు నిలదీయడంతో సమాధానం లేని అధికారులు పోలీసుల సహకారంతో సముదాయించి గ్రామ సభను మమ అని ముగించడం జరిగింది.

# నేతాజీ ఆశయాలను కొనసాగిద్దాం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిద్దామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్నీ యువతకు పిలుపునిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ బోస్ 128వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సురేందర్ సన్ని మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీ మొదలగు వారు శాంతియుత పోరాటాలు చేస్తుంటే అందుకు భిన్నంగా సాయుధ పోరాటాల ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని ఆజాద్ హింద్ ఫౌజ్ అనే ప్రయివేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసి ఆంగ్లేయులను గడగడలాడించిన మాహా స్వాతంత్ర్య ఫ్లోరాట యోధులు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గద్దల వినయ్ కుమార్, తూముల శ్రీనివాస్, మంద భాస్కర్ యాదవ్, బొడ్డుపల్లి రాంమూర్తి, కల్లేపల్లి రవి, తాల్లపల్లి అంజయ్య, శ్రీనివాస్, బొంకూరి భూమయ్య, పల్లే రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తికి, సాహసానికి ప్రతీక నేతాజీ సుభాష్ చంద్రబోస్

- అవగాహన ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు
- ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

**సుల్తానాబాద్,జనవరి 23 (ది క్రైమ్ న్యూస్):** బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతి రేకంగా సాయుధ పోరాటానికి సిద్ధపడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తికి, సాహసానికి ప్రతీక అని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు, యజమాన్యం పురవీధుల గుండా నేతాజీ నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు నేతాజీ గురించి అవగాహన కల్పించేందుకు పబ్లిక్ ను నేతాజీ గురించి అడిగిన ప్రశ్నలకు పబ్లిక్ సరియైన సమాధానాలు ఇచ్చి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. నేతాజీ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అని ,దేశ ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం పొందిన మహోన్నత నాయకుడు నేతాజీ సుబాష్ చంద్రబోస్ అని, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమికొట్టొచ్చని నమ్మిన నేతాజీ సుబాష్ చంద్రబోస్ దానిని ఆచరణలో పెట్టి ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యాన్ని స్థాపించి స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. దేశం కోసం 11 సార్లు జైలు జీవితాన్ని గడిపారని, ఉద్యోగాన్ని దేశం కోసం తృణప్రాయంగా తేజించరని మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంతరం ఇస్తాను అంటూ దేశ యువతలో స్వాతంత్ర కాంక్షలు రగిల్చారని అన్నారు. అన్యాయాన్ని, అవినీతిని ప్రశ్నించే నైజాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని తద్వారా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై మనం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ ర్యాలీలో సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన జర్నలిస్ట్‌కు చేయూత

- రూ.30,300, నిత్యావసర సరుకులు అందజేత



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మనం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో పరిశీలించిన వైద్య బృందం పరిస్థితి చేజారకుండ ఉండటానికి రాజశేఖర్ కుడి కాలును తొలగించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజశేఖర్ కుటుంబానికి చేయూతనందించేందుకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు రూ.30,300,అలాగే నిత్యావసర సరుకులను గురువారం క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు చింతకింది చంద్రమౌళి,నారాయణదాసు అశోక్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్నరాతుపల్లిలో రాజశేఖర్ ను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.పెగడపల్లి సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ నిత్యావసర సరుకులు అందజేశారు. చేయూత నందించేందుకు సహృదయంతో ముందుకు వచ్చిన జర్నలిస్ట్ లకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు. ఇంకా దాతలెవరైనా ఉంటే రాజశేఖర్ కు అండగా ఉండటానికి ముందుకు రావాలని, నేరుగా రాజ శేఖర్ సెల్ నెంబరులో 9490099402 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సలహాదారు కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,కోశాధికారి బెజ్జంకి నరేష్, ఉపాధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, వీరమల్ల విద్యాసాగర్ రావు, కార్యవర్గ సభ్యులు జిలకర రమేష్, సభ్యులు నసీర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ

- టాస్క్ కోర్సుల పై యువతకు అవగాహన కల్పించాలి
- టాస్క్ రీజనల్ సెంటర్‌ను ఎక్కువ మంది వినియోగించుకునేలా చర్యలు
- టాస్క్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి లోని ఎంపీడీవో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్) రీజనల్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ద్వారా 2 బ్యాచ్ లకు శిక్షణ అందించామని, ప్రస్తుతం 3వ బ్యాచ్ కు ట్రైనింగ్ జరుగుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అందించే వివిధ సాఫ్ట్ స్కిల్స్, సాంకేతిక కోర్సులు వివరాలను జిల్లాలోని విద్యార్థులకు, నిరుద్యోగులకు తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నిరుద్యోగ యువత వద్దకు చేరుకొని అవసరమైన కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు టాస్క్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా 18 సంవత్సరాల నిండిన యువత శిక్షణ పొందవచ్చని, ఇక్కడ ఇంజనీరింగ్ ఫార్మసీ ,డిగ్రీ, ఐటిఐ ,డిప్లమా వంటి కోర్సులు చదివిన యువతకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, నైపుణ్య శిక్షణను అందించేందుకు ఈ టాస్క్ సెంటర్ ఉపయోగ పడుతుందని, దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజనల్ హెడ్ కం ట్రైనర్ డాక్టర్ టి కౌసల్య బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజల స్ఫూర్తి కెరటం నేతాజీ సుభాష్ చంద్రబోస్

- ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ అధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. బిజెపి నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు,భారత ప్రజల స్ఫూర్తి కెరటం నేతాజీ సుభాష్ చంద్రబోస్ , ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరచాడు. బోసు మరణం వివాదాస్పదమైంది. 1945 ఆగస్టు 18 లో తైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు. నేటి యువత నేతాజీనీ ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలను సాదించుకోని,ఆయన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్ ఈర్ల శంకర్ పోల్సని సంపత్ రావు తంగేడా రాజేశ్వరావు వొళ్లే తిరుపతి శ్రీనివాస్ రెడ్డి శివంగారి సతీష్ అభిరావు గుడ్ల సతీష్ ముంజ రాజేంద్ర ప్రసాద్ ఆనంద్ రావు వునుకొండ తిరుపతి గాధసి సతీష్ పిట్టా వినయ్ కుక్క వంశీ బాలసాని శ్రీనివాస్ బొడ్డుపల్లి కుమార్ శివసాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోపిడీ లేని సమాజ స్థాపన సిపిఎం లక్ష్యం

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దోపిడీ లేని సమాజ స్థాపనే ధ్యేయంగా సిపిఎం పనిచేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ ను గురువారం పెద్దపల్లి జండా చౌరస్తాలో ఆవిష్కరించిన ముత్యంరావు మాట్లాడుతూ నేడు బుజ్వా భూస్వామ్య నాయకత్వంలో ఉన్న దోపిడి సమాజాన్ని కూల్చి కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించడం లక్ష్యంగా సిపిఎం పనిచేస్తుందని, ప్రజల పార్టీ అయినా సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు తున్నాయని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా జనవరి 25న భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, ఈ మహాసభలకు సిపిఎం అఖిలభారత నాయకులు ప్రకాష్ కరత్, విజయ రాఘవన్, బృందా కరత్, బి.వి.రాఘవులు తదితరులు హాజరవుతారని, ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారని, నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పే నిర్ణయాలు చేస్తుందని, కార్మిక వర్గం పోరాడి సాధించిన చట్టాలని నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని అన్నారు. విద్యా, వైద్యం పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యతో దేశం అతలాకుతలం అవుతుంటే "ఒకే దేశం ఒకే ఎన్నిక" పేరుతో ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకుండా దాటవేసే ధోరణిలో అనుసరిస్తుందని, ఎన్నికల సందర్భంగా వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సిపెల్లి రవీందర్, పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లేపల్లి అశోక్, నాయకులు మోదుంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, నవీన్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడికి 10 వేల రూపాయలవిరాళం అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 23:-** కమాన్ పూర్ గ్రామపంచాయతిలోని కిష్టంపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడికి సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి బుధవారం 10564 రూపాయలను అందజేశారు. సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు 10564/- (అక్షరాల పదివేల ఐదు వందల అరువై నాలుగు రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈసందర్బంగా కొలిపాక రాజయ్య మాట్లాడుతూ మేము ఏకార్యక్రమం చేపట్టిన బోనాల వెంకటస్వామి తన వంతుసహాయంతప్పకుండాఆర్థికసాయంఎన్నో విధాలుగా అందజేశారని తెలియజేశారు. ఆయనకు అలాగే వారి ఫౌండేషన్ సభ్యులకు తమ గుడి తరుపున అలాగే గుడి సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో కొలిపాక రాజయ్య, యాదగిరి వెంకటేష్, తోడేటి మహేందర్, తోడేటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో పంచాయతీరాజ్ ఈఈ మృతి

## చంద్రశేఖర్ మృతిపట్ల కలెక్టర్, ఎమ్మెల్యే దిగ్భ్రాంతి...





**కరీంనగర్ టౌన్, జనవరి23(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్ చంద్రశేఖర్ (59) గురువారం గుండెపోటు మరణించారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన చంద్రశేఖర్ ఉద్యోగరీత్యా కరీంనగర్ లోని విద్యానగర్ లో నివాసం ఉంటున్నారు. ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు చంద్రశేఖర్ ను హుటాహుటిన అపోలో రీచ్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆయన తుది శ్వాస విడిచారు. గుండెపోటుతో పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ మరణించిన విషయం తెలుసుకున్న మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి హుటాహుటిన ఆపోలో రీచ్ కు చేరుకొని ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మరణానికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. చంద్రశేఖర్ మృతిపట్ల వారు సంతాపం ప్రకటించారు. ఆస్పత్రిని సందర్శించిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అలాగే ఈఈ ఆకస్మిక మృతి విషయాన్ని తెలుసుకున్న పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజినీర్ లచ్చయ్య, క్వాలిటీ కంట్రోల్ ఈఈ సూర్యప్రకాశ్ తోపాటు పలువురు డెప్యూటీ ఈఈలు, ఏఈలు,మినిస్టీరియల్ స్టాఫ్ ఉద్యోగులు ఆస్పత్రికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు.

# సుభాష్ చంద్రబోస్ పోరాటం నేటి యువతకు ఆదర్శం

- బిజెపి మాజి ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 22:** భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయమని బిజెపి మాజి ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ కొనియాడారు. బిజెపి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నాయకులు నిర్వహించారు. రామగిరి మండలం సెంటనరీ కాలనీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించి వారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న నేతాజీ బ్రిటిష్ కాలంలో ఐఏఎస్ చదివి వారి దగ్గర ఉద్యోగం చేయడం ఇష్టం లేక రాజీనామా చేసి ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొని మిలిటరీని తయారుచేసి నాయకత్వం వహించి బ్రిటిష్ వాళ్లను గడగడలాడించిన యుద్ధ వీరుడు సుభాష్ చంద్రబోస్ జయంతి ఉన్నది గాని వర్ధంతి లేని వీరుడు అని భారత దేశ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ బతికి ఉన్న ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజి ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, సెంటనరికాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, తాటికొండ గోపాల్ గౌడ్, పూసల సత్యనారాయణ, ముత్యాల ప్రభాకర్, బూడిద సుమన్, ముత్యాల రాకేష్, తూగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు కాకున్నా పథకాలను దారిమళ్లించే ఆలోచన ఉన్నవాళ్లు ఆలోచనలు మానుకోవాలి

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి,లక్ష్మీ పూర్, శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి, వన్నారం, ఈదలగట్టేపల్లి గ్రామాల్లోని గ్రామపంచాయతీల ఆవరణలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ముంజంపల్లిలో నిర్వహించిన గ్రామసభకు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.....గత పదేళ్ళలో ముంజంపల్లిలో ఒక్కరేషన్ కార్డైనా వచ్చిందా అని అడుగగా ఉన్నయే కొట్టేశారని ప్రజలు తెలుపడంతో మరి ఏ ముఖంపెట్టుకుని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయో గమనించాలని కోరారు.ఏ రాజకీయ నాయకుడి ప్రమేయం లేకుండా అర్హులైన వారికి రేషన్ కార్డు ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని హామీ ఇస్తూ జనవరి26 నుండి భూమి లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12000 రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం మాదిరిగా బీడు భూములు, ఫంక్షన్ హాల్లు, గుట్టలు, కొండలకు కాకుండా పంట భూములకే ఇస్తుందన్నారు. భూమి ఉండి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు దరఖాస్తు చేసుకోవాలన్న ఆలోచన ఉన్నవాళ్ళు ఎవరైనా ఉంటే పథకాలను దారి మళ్లించే ఆలోచన మానుకోని భూమిలేని నిజమైన రైతుకూలీకి పథకం అందే విధంగా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. బీడుభూమికీ కాకుండా పంటను పండించే భూమికే రైతు భరోసా అందిస్తామని తెలిపారు.పథకాలలో అసలైన అర్హులకు అన్యాయం జరగవద్దనే ఉద్దేశంతో ఎవరు అర్హులో తెలుసుకునేందుకే గ్రామ ప్రజల ముందే దరఖాస్తుల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ బండి రాజేశ్వరి, ఉపాదిహామీ టీ.ఏ పూల మమత ,ఎఈఓ డి.వంశీ కృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బి.శైలజ, పంచాయతీ కార్యదర్శి పద్మలత ఫీల్డ్ అసిస్టెంట్ అనిత గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు...



**సుల్తానాబాద్, జనవరి 23(ది క్రైమ్ న్యూస్):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు, సీనియర్ నాయకుడు కడారి అశోక్ రావు మాట్లాడుతూ- స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కృషి మరువలేనిదని నేటి యువతకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వతంత్రాన్ని ఇస్తాను అని చాలా మంది యువకులలో స్ఫూర్తి నింపి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనే చేసారని, అణువణువునా దేశభక్తిని నింపుకుని స్వేచ్ఛావాయువులకై చెలరేగిన చైతన్య పవనమని,, "ఆజాద్ హింద్ ఫౌజ్" ను స్థాపించి ఆంగ్లేయుల గుండెల్లో ఫిరంగులై ప్రేలిన విప్లవ వీర కిషోరం సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు, వారి ఆశయ సాధనకు బీజేపీ నాయకులు కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని కోరారు.. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సౌదరి మహేందర్ యదవ్, కొమ్ము తిరుపతి, కామని రాజేంద్రప్రసాద్, అళ్ళెంకి రాజు, అల్లే శ్రీనివాస్, కొల్లూరి సంతోష్, ఎనగందుల సతీష్, కందునూరి కుమార్, మల్కా భాగ్యలక్ష్మి, శేఖర్ మాస్టర్, మెండే శంకరయ్య, వేముల శ్రీనివాస్, అనెంక వెంకటేష్, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

# కమాన్ పూర్ మండలంలో ముగిసిన గ్రామసభలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 23:** కమాన్ పూర్ మండలంలో నాలుగు పథకాలపై పెట్టిన గ్రామసభలు గురువారంతో ముగిశాయి. గురువారం మండలంలోని పేరాపల్లి ,కమాన్ పూర్, జూలపల్లి గ్రామాల్లో గ్రామసభలు ముగిశాయి. ఆయా గ్రామాల్లో గతంలో వచ్చిన ఇందిరమ్మ గృహాలు, నూతన రేషన్‌కార్డులు, ఇతరత్రా దరఖాస్తులవివరాలనుఆయా గ్రామసభల్లో వెల్లడించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఫలాలు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో జీ లలిత, తహసిల్దార్ వాసంతి, పేర్కొన్నారు. అలాగే కొన్ని గ్రామాల్లో లబ్ధిదారుల పేర్లు లేకపోవడంతో గ్రామ సభలో అధికారులను నిలదీయడం జరిగింది. అర్హులమైన మా పేర్లు ఎందుకు తొలగించారు అని ప్రశ్నించారు. దీంతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రజలకు వివరించడంతో గొడవలు సద్దుమణిగాయి. ఈ గ్రామ సభలో ఎస్సై కొట్టి ప్రసాద్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఎంపీ ఓ కాట భాస్కర్, ఆర్ ఐ స్రవంతి, ఏపీఓ లావణ్య, ఐకెపి ఎపిఎం శైలజ శాంతి, తోపాటు గ్రామ కార్యదర్శులు పేరపల్లి బచ్చల ప్రసాద్, జూలపల్లి అంబటి శంకర్, కమాన్ పూర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు సింగల్ విండో చైర్మన్ ఇనగంటిభాస్కరరావు,మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి,కిషన్ రెడ్డి, నక్క శంకర్, మల్యాల తిరుపతి, గుర్రం లక్ష్మీ మల్లు, బొమ్మగాని అనిల్, జంగేపల్లి అజయ్,మత్స్యగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, రాణ వేట లక్ష్మీనారాయణ, తోట రాజ్ కుమార్, పోల్ దాసరి సాయి, రంగు సత్యం, నక్క శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 23:** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ జన్మదిన కార్యక్రమాన్ని వన్ వరల్డ్ వన్ పీపుల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం నాయకుడు నల్లవెల్లి శంకర్, మరియు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మట్ట నరసయ్య ,కోలేటి శివ ,అనవేన లక్ష్మీరాజం ,దాసరి రామచంద్రం, గుడిసెల స్వామి, బోనాల సత్యం, గుర్రం లక్ష్మళ్ళు కలవల రాజేశం దాసరి రామస్వామి, మొదలు వారు పాల్గొన్నారు. కంఫర్ట్ గ్రామర్ స్కూల్ పిల్లలతో ఆపిల్ కిడ్స్ స్కూల్ పిల్లలతో కార్యక్రమం నిర్వహించి వారికి బుక్స్ పెన్స్ ప్రముఖుల చేత అందించారు. సుభాష్ చంద్రబోస్ లేకుంటే భారతదేశమే లేదు అనే నినాదంతో ఆయన అడుగుజాడల్లో దేశ ప్రజల అభివృద్ధి కోసం ప్రజలు నడవాలని వక్తలు సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి, భారత దేశాన్ని దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయడానికి అవిశ్రాంతంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు "నేతాజీ సుభాష్ చంద్రబోస్"అని వక్తలు ఈ సందర్భంగా కొనీఆడారు.

# క్రీడా వార్షికోత్సవ వేడుకలు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 23:** రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను క్రీడా వార్షికోత్సవ వేడుకలను తేదీ: 25-01-2025 ( శనివారం) రోజున సాయంత్రం 05 గంటలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు నిర్వహించబడునని, అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉద్యోగులు, ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.



## స్టేడియంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలి

### - ఆర్.జి-త్రీ ఏరియా జిఎం రఘుపతి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్) జనవరి 23:** రామగిరి మండలం సీనియర్ కాలనీలోఈనెల 26న స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేయాలని ఇన్చార్జి జిఎం గుంజపడుగు రఘుపతి అన్నారు. గురువారం రామగుండం-3 ఏరియా ఇంఛార్జ్ జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి స్టేడియం ను పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలో వేడుకల నిర్వహణ కోసం సివిల్, సెక్యూరిటీ, ఎలక్ట్రికల్ విభాగాల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు అందించారు. వేడుకల్లో పాల్గొననున్న విద్యార్థులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ షబ్బీరొద్దీన్, అధికారులు గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పాటు తల్లులకూ ఆటల పోటీలు





**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం చెంజర్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈనెల26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లులకు కూడా పోటీలను నిర్వహించడం విశేషం. గోలి చెంచా,తాడు ఆట,కుర్చీ ఆటల పోటీలను విద్యార్థుల తల్లులకు నిర్వహించగా గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులను ప్రధానం చేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ మనోజ్ విద్యార్థులు విద్యార్థులు తల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు




**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో వాసవ్య విద్యాలయం లోని విద్యార్థిని విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి నాయకులు వద్దేపల్లి శంకరన్న, టి. బి. జి. కె. ఎస్ ఆర్. జి.- ఏరియా ఉపాధ్యక్షులు, తెలంగాణ అవతరణ పత్రిక ఎడిటర్ కిషోర్ యాదవ్, నినాదం పత్రిక చీఫ్ పూసల మోహన్ పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయులు నేతాజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవలందించాలన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ చేస్తున్న సేవలను వారు అభినందించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు వద్దేపల్లి శంకర్, కిషోర్ యాదవ్, పూసాల మోహన్, ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బండి చంద్రమౌళి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయానికి బోరు ఏర్పాటు చేసిన తుమ్మనపల్లి శ్రీనివాసరావు

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఇంద్రనగర్ లోని పెద్దమ్మ తల్లి దేవాలయానికి నీటి సదుపాయం కొసం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ముదిరాజ్ సంఘం సాయం కోరగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావుకి తెలపడంతో శ్రీనివాస్ రావు తానే స్వయంగా బోరు ఏర్పాటు చేసేందుకు గురువారం కొబ్బరికాయ కొట్టి బోరు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దామ అంజయ్య, కాంగ్రెస్ నాయకులు మెంగని తిరుపతి, సుంక నరేందర్, కిరణ్, చక్రం అంజి,సదానందం,కుంభం వెంకటేష్,కూన రవి,చంద్రయ్య, దాము నరసయ్య,కున రమేష్,కున శ్రీనివాస్,కూన అంజయ్య,అనిల్,చక్రి, కున రాయమల్లు, శ్రీనివాస్, , బల్ల సతీష్ గ్రామ ప్రజలు, శ్రీనన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# రైతు సేవా కేంద్రం, వాణిజ్య భవన సముదాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఆముదాలపల్లిలో మెట్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రైతు సేవా కేంద్రం, వాణిజ్య భవన సముదాయాలను గురువారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ........ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిందని, పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేయలేని పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. వ్యవసాయ సహకార సంఘాలు పరపతి పెంచుకున్నప్పుడే మనుగడ సాయిస్థాయని సూచించారు.నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీని,



ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, సంజీవరెడ్డి, డైరెక్టర్లు అంతం రవీందర్ రెడ్డి,తుమ్మల శ్రీరాంరెడ్డి, పద్మ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అమ్ముల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# జైహింద్ నినాద నేత సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు. ఆజాద్ హింద్ ఫౌజ్ నిర్మాత, జైహింద్ నినాద నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ. జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నిఫా, మరియు నేషనల్ యూత్ ప్రాజెక్టు ఆద్వర్యంలో శారద నగర్ లోని ప్రభుత్వ బాలికల కళాశాల యందు ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి. రాజేందర్ అధ్యక్షతన. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్నేహ సాహితి గ్రంథాలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఏలేశ్వరం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. దేశంకోసం ప్రాణాలర్పించిన యోధుడు, సర్వం త్యాగం చేసిన మహానుభావుడు, భారత మాత దాస్యశృంకలాలను తెంచిన వీర పుత్రుడు, మనందరికీ ఆదర్శప్రాయుడు అనీ, నేటి యువతకు ప్రేరణ, వారి దేశ భక్తి మార్గంలో ముందుకు సాగాలని, స్వార్థం,




సంకుచిత స్వభావాన్ని , విడనాడాలని విద్యార్థులకు, పిలుపునిచ్చారు. పదవుల కాంక్ష లేని నాయకుడు నేతాజీ, అన్యాయాలను ఎదిరించి పోరాడాలి, అవినీతి, అరాచకాల, ఉన్మాదా నికి, నిరుద్యోగ నిర్మూలనకు, దేశ సమైక్యతకు, మతసామరస్యానికి, కృషీ చేయాలని సందేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు,రాష్ట్ర అధ్యక్షులు కె. యాదవ రాజు పాల్గొని నేతాజీ చిత్ర పటానికి పూల మాల సమర్పించి ఘననివాలులు, అర్పించారు

# గ్రామ సభల్లో గందరగోళం

**ముత్తారం.జనవరి.23.(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ఈ నెల 26 నుంచి అమలు కానున్న పథకాలపై ముత్తారం,అడవి శ్రీరాంపూర్,కేశ నపల్లి,హరిపురం,మైదం బండ,మచ్చుపేట,పారుపల్లి,ఖమ్మంపల్లి గ్రామ సభల్లో ఆరు గ్యారంటీల అమలుపై అధికారులను ప్రజలు నిలదీశారు. ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామ సభలు గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్దిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు,అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది. మండలంలోని ముత్తారం గ్రామ పంచాయతీలో అర్హులైన వారికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు రాలేదని అధికారులను ప్రజలు నిలదీశారు.రైతు భరోసా ఇంతవరకు జాడ లేదు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.మార్పు కోసం కాంగ్రెస్ కు ఓటేస్తే మా బతుకులను ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిజమైన అర్హత కలిగిన లబ్దిదారుల పేర్లు జాబితాలో లేవని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేశనపల్లి గ్రామంలో డిఆర్డిఓ కలిందిని మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో అర్హత కలిగిన కొంతమంది లబ్దిదారుల పేర్లు ఎంపిక చేసిన





జాబితాలో రాలేదని మాదృష్టికి వచ్చిందని,పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎవ్వరు ఆందోళన పడద్దని అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు.

# భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

## - జాబ్ కార్డు నిబంధనలు ఎత్తివేయాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 23:** మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని ఇప్పుడు ఆగ మేఘాల మీద జాబ్ కార్డు 20 రోజుల పని దినాలు నిబంధనలు పెట్టి కూలీల సంఖ్యను కుదించి కష్టజీవులకు ఈ పథకం దూరం చేసే ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు ప్రభుత్వం స్పందించి జాబ్ కార్డ్ నిబంధనలను ఎత్తివేసి భూమిలేని నిరుపేదలకు ఈ పథకం వర్తింపజేసి పేద కూలీలను ఆదుకోవాలని అలాగే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, కూలీలు, ఉన్నారు.




# ప్రజల మధ్య కొనసాగుతున్న గ్రామసభలు

- మూడో రోజు కొనసాగుతున్న గ్రామసభలు
- నాలుగు పథకాల కోసం అర్హుల గుర్తింపు
- గ్రామసభల్లో జాబితా ప్రదర్శన
- 24 దాకా నిర్వహణ, 26న పథకాల ప్రారంభం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 23:** ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామసభలు ప్రజల మధ్య కొనసాగుతున్నాయని రామగిరి మండల ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ లబ్ధిదారుల ఎంపిక కోసం రామగిరి మండలంలోని నాగేపల్లి, నవాబ్ పేట, బేగంపేట, లొంక కేసరం, చందనాపూరు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు గురువారం గ్రామసభలు నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతం తయారు చేసింది ప్రాథమిక జాబితా మాత్రమేనని, ఇందులో మార్పులు చేర్పులు ఉంటాయన్నారు. ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వారం పది రోజులలో వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి రేషన్ కార్డులు కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేశామని అన్నారు. అనంతరం ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది.గతంలో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు, అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను సిద్ధంచేయనున్నారు.సాగుకు యోగ్యమైన భూమికి ఎకరాకు ఏడాదికి రైతుభరోసా కింద రూ.12వేలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని ఉపాధి కూలీలకు ఏటా రూ.12వేలు రెండు విడతల్లో అందించనున్నారు. నిరుడు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వారికే ఇందిరమ్మ భరోసా పథకం వర్తించనుంది. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందనున్నాయి. ప్రజాపాలన, కులగణన సర్వేతోపాటు 2014నుంచి ఇప్పటివరకు కొత్తరేషన్ కార్డులకోసం మీసేవ ద్వారా సమర్పించిన దరఖాస్తులను సాంకేతిక సమాచారం ద్వారా అర్హులను గుర్తించారు. వాటి ఆధారంగా ఆ కుటుంబాల వద్దకువెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గ్రామ, వార్డు సభల్లో ఆమోదం తర్వాత కొత్తకార్డుల జారీకి చర్యలు చేపట్టనున్నారు. ఇదిలాఉండగా.. సర్వేలో పేర్లు రానివారు తిరిగి గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించొచ్చునని అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ప్రజలకు వారు భరోసా కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బేగంపేట గ్రామ సభ కు రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, చందనా పూర్ గ్రామ సభ లలో రామగిరి ఎంపీడీఓ శైలజా రాణి, లోంకకేసారం గ్రామసభ లో ఎంపీవో ఉమేష్,బేగంపేట, నవాబుపేట లలో తహసీల్దార్ రామచంద్ర రావు ,నాగేపల్లి లో వెటర్నరీ డాక్టర్ దుర్గా ప్రసాద్, లొంకాకేసరం లో ఇరిగేషన్ రమేష్ లతో గ్రామ సభ లు ఈ రోజు తో విజయవంతముగా పూర్తి చేయడం జరిగింది. ఇంకా ఆయా పంచాయతీ కార్యదర్శులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ఇచ్చిన దరఖాస్తుల్లో అర్హులను ఎంపిక చేస్తాం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అమలు కార్యక్రమంలో నాగపెల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ దుర్గ ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న ల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామసభల్లో ప్రకటించే జాబితాల్లో పేర్లు లేనివారు ఆందోళన చెందవద్దని, తిరిగి కొత్తగా ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తిస్థామని అన్నారు. నాగేపల్లి లో అర్హులందరికీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అందుతాయని పేర్కొన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. అక్కడక్కడా కొంతమందికి జాబితాల్లో పేర్లు లేవని ఆందోళన చెందుతున్నారని, వారికి అర్హత అంటే ఆయా సంక్షేమ పథకాలు అందించేలా గ్రామ సభల్లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

# ప్రమాదాల నివారణకు పశువుల కొమ్ములు, మెడకు రేడియం స్టిక్కర్లు

## - ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి అనిల్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల్లో పశువులు తరచుగా ప్రమాదలకు గురి కావడం,వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడడం జరుగుతుంది,ఈ సమస్య కొంతవరకు పరిష్కారం కోసం రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణంలో పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో తిరుగుతున్న పశువులను,వాహనదారులను రోడ్డు ప్రమాదాల బారి నుంచి రక్షించేందుకు వాటి కొమ్ములు, మెడకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో,రోడ్డు మీద మనుషులు,వాహనాలతోపాటు పశువులు కూడా స్వేచ్ఛగా తిరుగుతూనే ఉంటాయి. పగలైతే ఫర్వాలేదు,రాత్రిళ్లు వాహనదారులకు, పశువులకు ఒకోసారి ప్రాణాల మీదకు తెస్తోంది. పశువులను తప్పించుకోబోయిన వాహనాలకు యాక్సిడెంట్లు అవుతున్నాయి. ఆ ప్రమాదాల్లో వాహనదారులకు, కొన్నిసార్లు పశువులకు కూడా తీవ్ర గాయాలవుతున్నాయి. కావున ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పశువుల మెడలకు చుట్టేటంత రేడియం స్టిక్కర్ లను వీధిలో తిరుగుతున్న పశువుల మెడలో వేయడం జరిగిందిని, ఇక రాత్రిళ్లు అవి రోడ్ల మీద తిరిగినా సరే,దూరం నుంచే వాహనదారులకు వాటి ఆనవాలు తెలుస్తుంది కాబట్టి ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు.

# నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు భవనాలను పరిశీలించిన సీపీ

## - పనులను త్వరగా పూర్తి చేయాలి
## - త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ల ప్రారంభోత్సవం
## - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో నూతనంగా మహిళ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎలిగేడు పోలీస్ స్టేషన్ ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం జి ఓ ను కూడా విడుదల చేయడం జరిగింది. దానిలో భాగంగా నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు భవనాలు, స్థలాలు గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి , పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఇతర అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పెద్దపల్లి మహిళ పోలీస్ స్టేషన్ కోసం వ్యవసాయ మార్కెట్ లో, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కోసం బంధం పల్లి లో ప్రాథమిక పాఠశాల భవనం ప్రతిపదించడం జరిగింది, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం ఇప్పుడు పోలీస్ స్టేషన్ కొనసాగుతున్న భవనం అదేవిదంగా ఎలిగేడు పోలీస్ స్టేషన్ కోసం పాత ఎం. ఆర్ వో కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అట్టి భవనాలు పోలీస్ స్టేషన్ లకు అనుగుణంగా మార్పులు చేస్తూ, పునరుద్దరణ పనులు చేయడం జరుగుతుందని దానికి సంబందించి పనులు పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఆదేశాలు జారీ చేయడం కోసం సందర్శించడం జరిగిందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు, జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్, సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతిశీల మహిళా సంఘాల ఐక్యత సభను ఈనెల 24న జయప్రదం చేయండి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 23:** రామగిరి మండలం సెంటనరీ కాలనీలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో జనవరి 24న మంచిర్యాల జిల్లా కేంద్రం లో ని సుచిత్ర కన్వెన్షన్, (సిఎంఆర్) లో జరుగు ప్రగతిశీల మహిళా సంఘాల ఐక్యత సభ వాల్పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పి.ఓ.డబ్ల్యు నాయకురాలు ఎస్ ఓదమ్మ మాట్లాడుతూ మహిళా సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం లక్ష్యంగా ప్రగతిశీల మహిళా సంఘం 1974 లో స్థాపించబడింది ఆనాటి నుండి మహిళలపై హింసకు వేధింపులకు అసభ్య సంస్కృతికి సాహిత్యానికి వరకట్న వేధింపులు హత్యలకు లైంగిక అత్యాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ఆ తర్వాత అధిక ధరలు అవినీతి నిరుద్యోగానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్పంచుకుందన్నారు. నాటి నుండి నేటి వరకు మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం చాలా రాస్తుందని హిందూ మతం మాదం రాజ్యాంగ మార్చడానికి ప్రయత్నం చేస్తుందని మైనార్టీలపై దాడులు ప్రజాసంఘవాదులను అరెస్టులు, హత్యలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయన్నరు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి వారు గ్యారెంటీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో ప్రగతిశీల మహిళా సంఘాల ఐక్యత సభ జనవరి 24న మంచిర్యాలలో జరుగుతుందని ఈ ఐక్యత సభను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) నాయకురాళ్ళు ఎం లక్ష్మి, ఎం.రాజేశ్వరి, ఈ లక్ష్మి, కే సావిత్రి, యు స్వప్న, రాజ్యలక్ష్మి, జే పద్మ, కోమల, రేణుక, బి లక్ష్మి, జి లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.





# రాజారాంపల్లి ఆదివాసితోటి కమిటీ అభినందన

**ఎండపల్లి, జనవరి 23(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల రాజరాంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పడిన గ్రామ మండల కమిటీలను కురిసెంగ వేణు ఆదివాసి తోటి జాతి నాయకులు అభినందించి ఆకుపచ్చ ఆత్మీయకండువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ గ్రామస్తులను ఉద్దేశించి ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కురుసంగ వేణు మాట్లాడుతూ...ఆదివాసి తోటి పివిటిజీలుగా ఉన్న తమకు రావలసిన పూర్తి హక్కులను ప్రభుత్వం నుండి సాధించే దిశగా ప్రయాణం చేయాలని అవసరమైతే శాంతియుత పోరాటం ద్వారా సాధించాలని సంఘటితంగా సమైక్యంగా ఉద్యమించినప్పుడే తమ హక్కులు సాధన సాధ్యమవుతుందని వారన్నారు. రాజ్యాధికారం కోసం రానున్న ఎన్నికల్లో తమ జాతి నుండి వార్డు మెంబర్ సర్పంచ్ గా పోటీ చేయాలని ఈ సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇంకా ఆదివాసి పివి టీజీలకు చెందిన ఏ ఏ వై అంత్యోదయ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం నుండి సాధించే దిశగా ప్రయాణించాలని పేర్కొన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ఉపాధి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ గ్రామస్తుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని ఆదివాసి తోటి ప్రజలందరూ త్వరలో జగిత్యాల జిల్లాలో జరగబోవు జగిత్యాల జిల్లా కమిటీ ఎన్నికలకు విజయవంతం చేయాలని, జిల్లాలో ఎన్నికల్లో ఇక్కడి నుండి స్థానికులు కూడా పోటీ చేయాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఉన్నతను ఆదివాసి తోటి జాతి సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి, కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ గ్రామ కమిటీ అధ్యక్షులు కురుసంగ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆత్రం స్వరాజ్, ఉపాధ్యక్షులు ఆత్రం చక్రపాణి, కురుశంగా దామోదర్, బావని రావు, ఆత్రం శేఖర్, రత్నసాగర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఉరివేసుకొని ఆత్మహత్య

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** భార్యపిల్లలు రావడం లేదని జీవితంపై విరక్తి చెంది ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలుకలపల్లి గేట్కు చెందిన చిట్టబోయిన నరేష్ (35) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం నరేష్కు శ్యామలకు వివాహమై ఇద్దరు కొడుకులు యశ్వంత్, రిశ్వంత్ ఉన్నారని, భార్య భర్తలకు మధ్య గొడవలు జరుగగా ఆమె పిల్లలను తీసుకొని తన తల్లిగారింటికి వెళ్లిపోయిందని తెలిపారు. అప్పటి నుంచి నరేష్ మద్యానికి బానిసై భార్యా పిల్లలు ఇంటికి రావడంలేదని ఆవేదనతో జీవితంపైవిరక్తి చెందిఅతడు కిరాయికి ఉంటున్న ఇంటిలోగలఫ్యాన్కుచీరతో ఉరివేసుకొనిఆత్మహత్యచేసుకున్నట్లు,ఈమేరకుతల్లి చిట్టబోయిన శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## సీనియర్ నాయకున్ని పరామర్శించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ముత్తారం.జనవరి.23.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చాంద్ పాషా అనారోగ్యంతో చికిత్స పొంది ఇటీవలే ఇంటికి వచ్చిన అనంతరం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,ముత్తారం మండల మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్నేని బుచ్చం రావు చాంద్ పాషాను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూసాల సంపూర్ణ చారి,సల్పాల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు..

## రూ.10వేల తీసుకుంటుండగా ఎసిబికి పట్టుబడ్డ రామగుండం ఎస్టిఓ

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ఓ రిటైర్డు ఉపాధ్యాయుని వద్ద నుంచి పెన్షన్ మంజూరుకు సంబంధించి లంచం తీసుకుంటుండగా రామగుండం సబ్ ట్రెజరీ ఆఫీసర్ (ఎస్టిఓ), ఆఫీస్ సబ్ ఆర్డినేట్లను ఎసిబి అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... రిటైర్డు ఉపాధ్యాయుడు కన్నూరి ఆనంద రావుకు సంబంధించి పెన్షన్ మంజూరు చేయడం కోసం ఎస్టిఓ ఏకుల మహేశ్వర్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ రెడ్డవేణి పవన్లు 10వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీంతో రిటైర్డు ఉపాధ్యాయుడు ఆనంద రావు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. గురువారం రిటైర్డు టీచర్ ఆనంద రావు నుంచి ఎస్టిఓ మహేశ్వర్, సబార్డినేట్ పవన్లు లంచం తీసుకుంటుండగా, ఎసిబి డీఎస్పీ రమణ మూర్తి రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం పట్టుబడ్డ వారికి కెమికల్ టెస్ట్? నిర్వహించారు. వీరిని కరీంనగర్ ఎసిబి స్పెషల్ కోర్టులో హాజరు పరుచనున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు..



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ):** స్వతంత్ర సమరయోధుడు జయంతులు తప్ప వర్ధంతులు ఎరుగని నాయకుడు ఆజాద్ హిందూ ఫౌజ్ స్థాపకులు నేతాజీ శుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు బిజెపి పెగడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి మాట్లాడుతూ నేతాజీ శు భాష్ చంద్రబోస్ గారికి బ్రిటిష్ పాలనలో ఉద్యోగం చేయడం అవమానంగా భావించి తన ఐఏఎస్ ఉద్యోగానికి తృణప్రాయంగా వదిలేసి రాజీనామా చేసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న గొప్ప దేశభక్తుడు అని కొనియాడారు. అసమయంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించడానికి గాంధీ, నెహ్రూలను ఒప్పించి కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి బ్రిటిష్ పాలకులను గండగడలాడించాడని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్, , మాజీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, శేరు అంజన్న, కొత్తూరి బాబు, సంకిటి రవీందర్ రెడ్డి, కోట మల్లేశం తోడేటి గట్టయ్య తడగొండ అంజి పోరేటి మల్లేష్ కడారి జనార్ధన్ కూన కుమార్ శ్రీనివాస్, ఘనంతుల పరశురామ్, పెద్ది బీరయ్య, లక్ష్మినారాయణ అజయ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభకి అనూహ్య స్పందన..





**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ పెగడపల్లి ):** మండలం లోని దోమలకుంట గ్రామంలో ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభ గురువారం రోజున నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ. పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ,కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన వారికి ఈ పథకాలను అందజేయడానికి మరియు అర్హులుగా ఉండి ఎవరైతే లిస్టులో పేరు లేకుండా ఉన్నవారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్, స్పెషల్ ఆఫీసర్ మనోహర్, టెక్నికల్ అసిస్టెంట్ నాని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ గ్రామ కార్యదర్శి మహేష్ కుమార్ మరియు గ్రామ పెద్దలు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు..

# నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షేనా

## - గ్రామసభలో గంధర గోళం.. - అర్హత ఉన్న పథకాల జాబితాల్లో పేర్లు సున్నా.. - అధికారులపై గ్రామస్థుల ఆగ్రహం..






**ఎండపల్లి, జనవరి23(ది క్రైమ్ న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాల గురించి క్షేత్రస్థాయిలో విచారణ నిమిత్తం మండలంలోని గ్రామ సభలో ఏర్పాటు చేసిన గ్రామసభలు గంధర గోలంగా మారాయి. ఎండపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో నిర్వహించిన సభలో సంబంధిత అధికారుల జాబితాలో అర్హుల పథకాల వివరాలను వెల్లడించాగా గ్రామ ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... అధికారులు పథకాలు అనర్హులను కూడ జాభితాలో చేర్చి అసలైన అర్హులకు న్యాయం చేయడం లేదని, అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని, గ్రామంలో చాలా మంది ఇళ్లులేక అవస్థలు పడుతున్నారని ప్రజలు అధికారులను నిలదీశారు. ఉపాధి హామీ పథకం ద్వారా రోజువారి కూలి చేసుకునే ఉపాధి కూలీలకు సరైన సమయానికి వేతనం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాలు ఎందుకు రావడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదని అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా సర్వేను సమగ్రంగా నిర్వహించి, అర్హులైనా అందరికి న్యాయం చేయాలని పథకాలు అందేల చూడాలని అధికారులను కోరారు. అనంతరం తహసీల్దార్ రవికాంత్ మాట్లాడుతూ... హార్హులైన వారు తమ పేర్లు జాభితాలో రానియెడల మళ్ళీ అప్లికేషన్ ఇవ్వాలని గ్రామస్తులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు 480, ఇండ్ల స్థలం లేనివారు 116, కొత్త రేషన్ కార్డులు 96, రేషన్ కార్డులో మార్పులు చేర్పులు 111, రైతు భరోసా పథకంద్వారా ప్రభుత్వనికి అందిన సమాచారం 56ఎకరాలను విచారణ జరిపి తొలిగించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ భరోసా 61మంది అర్హులుగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. మొదటి జాబితాలో పేరు రాని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం ఆర్ ఓ రవికాంత్, ఆర్ ఐ అశ్విన్, అధికారులు లావణ్య, మౌనిక నాయకులు ఎండీ ఆభి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందడమే లక్ష్యం

## - ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



**ఎండపల్లి,జనవరి23(ది క్రైమ్ న్యూస్ ):** ప్రజాపాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ కొరకై జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల యొక్క ఫలాలను అర్హులైన పేదవారికి దక్కే విధంగా చూస్తామని, ఆర్థికంగా డబ్బులు ఉన్నవారికి ఎట్టి పరిస్థితుల్లో వర్తింపజేయమని, కొంత మంది లిస్టులో పేర్లు రాకపోతే మాకు ఇల్లు రావు, రేషన్ కార్డులు రావని భయాందోళనలకు గురి అవుతున్నారని, ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని లిస్టులో పేర్లు రాకపోతే గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ నిన్నటి రోజున జైన గ్రామానికి వచ్చినప్పుడు ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన లబ్ధదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించడం జరిగిందని, అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరే విధంగా స్వయంగా మేమే బాధ్యత తీసుకుంటామని, జంగల్ నాలా ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నానని, పశిగామ వద్ద రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్స నిమిత్తం ఒక అత్యాధునిక సదుపాయాలతో వైద్య సిబ్బందితో ఒక ట్రామా సెంటర్ ను కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందనీ, అధికారులు కూడా ప్రతి ఒక్కరి దరఖాస్తూలు తీసుకొని వివరాలు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, అధికారులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి




**మహాదేవపూర్ జనవరి 23 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇళ్ల పథకాలకోసం, మహాదేవపూర్ మండలం,కుదురుపల్లి,ఎడపల్లి గ్రామాలల్లో ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది.. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఐటీ మరియు బారి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిదీ మనం మన ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని అన్నారు. ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాల కతీతంగా మద్దతు పలకాలని కోరారు. సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ఇప్పిస్తామని డబ్బులు అడిగితే నా దృష్టికి



తీసుకొని రండి తక్షణమే చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకుంటానని బహిరంగంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గారు,ఎంపీడీఓ గారు,అధికారులు గ్రామస్థులు,సిబ్బంది నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు ఉత్తముచ్చటేనా....

## రానున్న ఎన్నికల స్టంట్ కోసమే గ్రామ సభలు

### - మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్ టౌన్, జనవరి23(ది క్రైమ్ న్యూస్):** బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మొండిచెయ్యి చూపిన కాంగ్రెస్‌పై ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తుతూనే ఉన్నదని మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మండిపడ్డారు. అన్ని అర్హతలు ఉన్నా గతంలోనూ దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేర్లు రాలేదని, లబ్ధిదారులుగా ఎంపిక చేసిన వారికి రశీదు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు కేవలం ఎన్నికల స్టంట్ కోసమే అని, ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, రుణమాఫీ, పింఛన్లు అందడం లేదని, మహాలక్ష్మి డబ్బులను ఎప్పుడు పంపిణీ చేస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆయా గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించడమే కనిపించిందని ఆయా గ్రామాల్లో ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అధికారులు, పజాప్రతినిధులు తలలు పట్టుకున్నారని , పలుచోట్ల సర్వే సరిగ్గా లేదని, అవకతవకలు జరిగాయని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని,ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవరిస్తుంది. ఉన్నవారికే ఇండ్లిస్తరా గరీబోళ్లను పట్టించుకోరా అంటూ సర్ధార్ రవీందర్ సింగ్ గారు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రజా సమస్యలను పరిగణనలోకి తీసుకుని గ్రామ సభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పారదర్శకంగా దృష్టిసారించి అర్హులకే పథకాలను అమలు చేయాలని సర్ధార్ రవీందర్ సింగ్ గారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్, ఎడ్ల అశోక్, పొన్నం అనీల్ గౌడ్, కెమసారం తిరుపతి, పెండ్యాల మహేష్, మేకల చంద్రశేఖర్ యాదవ్, తూల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సంరక్షణ చట్టానికై కృషి చేస్తా పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు...





**కరీంనగర్ టౌన్, జనవరి23(ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, పట్టభద్రులతో సమావేశమై మద్దతు కోరిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల సంరక్షణ కోసం 2018 లోనే కేంద్రంతో మాట్లాడి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రైవేట్ సంరక్షణ చట్టాన్ని ప్రైవేటు బిల్లు చేసి ప్రవేశపెట్టినమని అన్నారు కానీ దీనిని ఎవరు సపోర్ట్ చేయక మరుగున పడిపోయిందని అన్నారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే సంరక్షణ చట్టం తీసుకురావడానికి కృషి చేస్తానని 22 సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై పని చేస్తున్నానని పట్టభద్రుల సేవే మార్గంగా అభివృద్ధి ధ్యేయంగా వస్తున్నానని అన్నారు. కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానన్నారు ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని పాలకూడిగా కాదు మీలో ఒకడిగా ఒక సేవకుడిగా మీ ముందుకు వస్తున్నానని ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లకు 10 లక్షల ఇన్సూరెన్స్ పదిలక్షల హెల్త్ కార్డు కై కృషి చేస్తానని అన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

### - వ్యవసాయం చేసే వారికి,రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తాం - చామనపల్లిలో ప్రజా పాలన గ్రామ సభకు హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, జనవరి23(ది క్రైమ్ న్యూస్):** ప్రజలందరూ ఓపికతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన ఇందిరమ్మ గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై నరేందర్ రెడ్డి మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతులకు పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని రైతు కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12, ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాళ్లు రప్పలు వ్యవసాయ యోగ్యత లేని భూములకు కొండలకు గుట్టలకు రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు ఇందులో నిజమైనటువంటి రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇస్తామని ఆనాడు కేసీఆర్ ఘోరంగా ప్రజలను మోసం చేసి వంచించారన్నారు. దశలవారీగా ఏందిరమ్మ ఇళ్లకు బిల్లులను చెల్లిస్తామని చెప్పారు. పూర్తిగా స్థలం లేని వారికి ఏం చేయాలనని ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది అన్నారు. ప్రజలందరూ ఎవరు ఆందోళన చెందకుండా ఓపికతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను దరఖాస్తు చేసుకొని సంక్షేమ ఫలాలను పొందాలని పిలుపునిచ్చారు. గత బి ఆర్ ఎస్ పాలన అవినీతిమయంగా మారిందని విమర్శించారు. టిఆర్ఎస్ దొంగల ముఠా లక్షల కోట్లు దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. అందుకే ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ విశ్వసనీయత కోల్పోయిందని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, ఏఈఓ సూచ్చారిత,పంచాయతీ సెక్రటరీ మహేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు దీకొండ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ దోమటి అశోక్,యూత్ అధ్యక్షుడు గంగయ్యా, టెంపుల్ చైర్మన్ రాజయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# గర్భధారణ సమయంలో బొప్పాయి తినడం వల్ల అబార్షన్ అవుతుందా? వైద్యులు ఏం చెబుతున్నారు?



గర్భధారణ సమయంలో మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. తల్లి, బిడ్డ ఇద్దరి భద్రత ముఖ్యం. చిన్న పొరపాటు కూడా తల్లి, బిడ్డపై ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో ఆహారం, పానీయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడానికి ఇది కారణం. ప్రెగ్నెన్సీ సమయంలో బొప్పాయి తినకూడదని మీరు తరచుగా వినే ఉంటారు. ఇంటి పెద్దలు కూడా అలానే చెబుతుంటారు. వైద్యులు కూడా వివిధ సలహాలు ఇస్తారు. గర్భిణీ స్త్రీలు బొప్పాయి తింటే గర్భస్రావం అవుతుందని కూడా కొందరు అంటున్నారు. ఇందులో ఎంత నిజం ఉందో చెబుతారా? ఒక అధ్యయనం ప్రకారం, గర్భధారణ సమయంలో పచ్చి బొప్పాయి తినడం వల్ల గర్భస్రావం లేదా అకాల డెలివరీ ప్రమాదాన్ని పెంచుతుందని, పండిన బొప్పాయి తినడం గర్భస్రావం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎలుకలపై చేసిన ప్రయోగం తర్వాత 2002లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో పండిన బొప్పాయిని తిన్న గర్భిణీ ఎలుకలకు గర్భస్రావం అయ్యే ప్రమాదం తక్కువగా ఉందని, అయితే పచ్చి బొప్పాయి తినడం వల్ల గర్భస్రావం, నెలలు నిండకుండానే డెలివరీ అయ్యే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బొప్పాయిలో ఉండే ఎంజైమ్‌ల వల్ల గర్భస్థ శిశువుకు నష్టం పెరుగుతుంది. అయితే, ఇప్పటి వరకు మనుషులపై అలాంటి అధ్యయనం లేదా పరిశోధన జరగలేదు. కానీ బొప్పాయి వినియోగం పూర్తిగా ప్రయోజనకరం లేదా హానికరం అని చెప్పలేము. పచ్చి లేదా పండిన బొప్పాయిలో లేటెక్స్, పాపైన్ ఉంటాయి. ఇవి అభివృద్ధి చెందుతున్న పిండానికి హానికరం. బొప్పాయిలోని రబ్బరు పాలు గర్భాశయం సంకోచించటానికి కారణమవుతుంది. ఇది పిండానికి చాలా హానికరం. గర్భధారణ సమయంలో పండిన బొప్పాయి తినడం ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ప్రజలు పండిన, సగం పండిన బొప్పాయి మధ్య గందరగోళానికి గురవుతారు. అటువంటి పరిస్థితిలో పిల్లలకి ఎటువంటి హాని జరగకుండా ఉండటానికి ప్రజలు బొప్పాయి తినకుండా ఉంటారు. బొప్పాయిని ప్రెగ్నెన్సీ సమయంలో తినవచ్చని, పూర్తిగా పక్వానికి వచ్చి తక్కువ పరిమాణంలో తీసుకుంటేనే తినవచ్చని కొందరు ఆరోగ్య నిపుణులు అంటున్నారు. పూర్తిగా పండిన బొప్పాయి విటమిన్ సి, విటమిన్ ఇ మూలం. అలాగే ఫోలిక్ యాసిడ్‌తో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.(గమనిక: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది.



# 6 నెలల వయస్సు వరకు పిల్లలకు నీరు తాగించకూడదు..

ఇంట్లోకి చిన్న అతిథి రాగానే.. తాతయ్యలే కాదు, ఇంట్లోని ప్రతి పెద్దాయన కూడా బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు తల్లిదండ్రులకు సలహాలు ఇవ్వడం మొదలుపెడతారు. తల్లిదండ్రులకు వైద్యులు ఇచ్చే సలహాల్లో ఆరు నెలల శిశువులకు నీరు తాగించకూడదనేది ఒకటి. నవజాత శిశువులకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇస్తారు. వైద్యులు వారికి ఆహారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. అంతే కాదు తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వడానికి వైద్యులు నిరాకరిస్తున్నారు. వేసవిలో విపరీతమైన వేడిలో, కొన్నిసార్లు తల్లులు, కుటుంబ సభ్యుల మనస్సులో ఒక ప్రశ్న ఉంటుంది. పిల్లవాడు నీరు తాగకపోతే అతనికి ఏ డీహైడ్రేషన్ సమస్య వస్తుందని. అయితే, వైద్యుల తెలిపిన వివరాల ప్రకారం, తల్లి పాలలో 80 శాతం నీరు ఉంటుంది. ఇది అవసరమైన అన్ని పోషణ, డీహైడ్రేషన్ సమస్యను తీరుస్తుంది. 6 నెలల వరకు నవజాత శిశువుకు తల్లి పాలు తప్ప మరేమీ ఇవ్వకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) పేర్కొంది. నవజాత శిశువులకు నీరు ఇస్తే, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ప్రమాదం ఉంది. ఈ స్థితిలో శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఎలక్ట్రోలైట్స్ శరీరంలోని ఖనిజాలు, రక్తం, మూత్రం, ఇతర శరీర ద్రవాలలో ఉంటాయి. సోడియం, క్లోరిన్, ఫాస్ఫేట్, పొటాషియం అన్నీ ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సరైన సమతుల్యతను నిర్వహించడం చాలా ముఖ్యం. ఇది కాకుండా, ఫార్ములా పాలు తాగే పిల్లల శరీరం కూడా నీరు లేకుండా హైడ్రేట్ గా ఉంటుంది. అందుకే కనీసం 6 నెలల తర్వాత మాత్రమే పిల్లలకు నీరు ఇవ్వాలని సూచిస్తున్నారు వైద్యులు. డైల్యూటెడ్ ఫార్ములా పాలను తినిపించడం లేదా ఎక్కువ నీరు ఇవ్వడం శిశువు ఆరోగ్యాన్ని మరింత దిగజార్చుతుందని గుర్తుంచుకోండి. సాధారణ నీటిని తాగడం వల్ల బిడ్డకు ఎలాంటి శక్తి అందదని నిపుణులు చెబుతున్నారు. ఇది



కాకుండా ఇది ఖాళీ కేలరీలను కూడా కలిగి ఉంటుంది. కనుక ఇది 6 నెలల ముందు శిశువుకు ప్రయోజనకరం కాదు. బదులుగా ఇది పిల్లల అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది.

## బాడీ మసాజ్ ఎందుకు, ఎవరికి అవసరం..? తప్పక తెలుసుకోవాలి.



వయసు యాభై దాటితే మీ దినచర్యలో బాడీ మసాజ్ కూడ చేర్చుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. 45 నుంచి 50 దాటితే శరీరం లోపల ఉండే భాగాల ఎదుగుదల ఆగిపోయి అరుగుదల క్రమంగా మొదలవుతుంది. ఫలితంగా పని సామర్థ్యం తగ్గి కాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, మెడ నొప్పులు, బ్యాక్ పెయిన్ వంటి రుగ్మతలు వేధిస్తుంటాయి. వీటికి చెక్ పెట్టాలంటే రెగ్యులర్ బాడీ మసాజ్ చాలా అవసరం. ఇందుకోసం మన ఇంట్లోనే రోజూ ఉదయం స్నానం చేయడానికి ఓ అరగంట ముందు 10-15 నిమిషాల పాటు మనకు మనంగా బాడీ మసాజ్ చేసుకుంటే సరిపోతుంది. బాడీ పెయిన్స్ మరీ ఎక్కువగా ఉంటే ఫిజియోథెరపీ వంటివి తప్పవు. బాడీ మసాజ్‌తో ఒళ్లు నొప్పులు రాకుండా ఉంటాయి. ముందే ఒంటి నొప్పులతో ఇబ్బంది పడుతున్నట్టయితే అవి తగ్గిపోతాయంటున్నారు. ఇంట్లోనే బాడీ మసాజ్ ఎలా చేసుకోవాలి.. ఆరోగ్య ప్రయోజనాలేంటో కూడా తెలుసుకుందాం.. ఇంట్లోనే బాడీ మసాజ్ చేసుకోడానికి కొబ్బరి నూనె లేదా బాదం నూనెను ఉదయం స్నానానికి వెళ్ళేముందు ఓ పది పదిహేను నిమిషాల పాటు ఆయిల్‌తో బాడీ మసాజ్ క్రమం తప్పకుండా చేసుకుంటే..చక్కటి ఫలితం ఉంటుంది. ఇందుకోసం కావాలంటే మంచి ఆయుర్వేద పెయిన్ రిలీఫ్ ఆయిల్ వాడినా మంచి ఫలితాలే వస్తాయి. మసాజ్ కోసం కావాల్సిన ఆయిల్ తీసుకుని మన చేతి వేళ్ళతోనే రాపిడి ప్రెషర్ తో ఒళ్ళంతా పట్టించాలి. ఓ పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. రోజూ క్రమం తప్పకుండా ఇలా చేస్తూ ఉంటే ఒళ్లు నొప్పులు మన దరి చేరవంటున్నారు. బాడీ పెయిన్స్ విషయంలో ముందే జాగ్రత్త పడటం చాలా అవసరం అంటున్నారు నిపుణులు. లేదంటే ఆ తర్వాత వైద్యం కోసం, ఫిజియోథెరపీ మెడిసిన్లు అంటూ ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఇలాంటి జాయింట్ పెయిన్స్, బాడీ పెయిన్స్ మరింత తీవ్రమైతే వేలకు వేలు పెట్టి ఖరీదైన సర్జరీలు, టెన్షన్లు తప్పవని నిపుణులు సూచిస్తున్నారు. ఒళ్లు నొప్పుల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు అనేక మంది ఉన్నారు. కాబట్టి రోజూ మనం బాడీ మసాజ్ అలవాటు చేసుకుంటే.. ఎన్నో అనారోగ్య సమస్యలను రాకుండా ముందే అడ్డుకోగలం అంటున్నారు. ప్రతిరోజూ మార్నింగ్ వాక్ తరువాత రెగ్యులర్‌గా బాడీ మసాజ్ చేసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదంటున్నారు. బాడీ మసాజ్ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఒకటి, రెండు కాదు.. ఏకంగా 25 రకాల లాభాలు ఉన్నాయని వైద్యులు, నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బాడీ మసాజ్ వలన రక్తప్రసరణ బాగా మెరుగవుతుంది. లో బ్లడ్ ప్రెషర్ ను నియంత్రిస్తుంది. ఒత్తిడిని బాగా తగ్గిస్తుంది. మజిల్స్ టెన్షన్ ని తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బాడీ పెయిన్స్ రాకుండా ఉంటాయి. ఆల్రెడీ బాడీ పెయిన్స్ ఉంటే తగ్గుతాయి.

## ఆ దేశంలో కొన్ని రకాల కాస్మెటిక్ ఉత్పత్తులతో తీవ్ర అనారోగ్యం.. వాటి అమ్మకం, వినియోగంపై నిషేధం..

ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కొన్ని రకాల మెడిసిన్స్ అమ్మకాలపై నిషేధం విధించింది. ముఖ్యంగా మైక్రోడెర్మాబ్రేషన్ వంటి కొన్ని కాస్మెటిక్ విధానాలకు ఉపయోగించే ముందులు లేదా కాస్మెటిక్ సర్జరీ తర్వాత నొప్పిని తగ్గించడానికి అమ్మే ఓవర్-ది-కౌంటర్ అనాల్జెసిక్ ఉత్పత్తులను ఉపయోగించవద్దని వినియోగదారులను హెచ్చరిస్తోంది. లేజర్ హెయిర్ రిమూవల్, టాటూయింగ్, చెవులు లేదా శరీరం మీద ఎక్కడైనా పియర్సింగ్ చేసినప్పుడు ఉపయోగిస్తున్న కొన్ని రకాల మందులపై నిషేధం విధించింది. అంతేకాదు ఫెడరల్ చట్టాన్ని ఉల్లంఘించి ఈ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసినందుకు ఆరు కంపెనీలకు, ఏజెన్సీలకు హెచ్చరిక లేఖలు జారీ చేసింది ప్రకారం ఈ ఉత్పత్తుల్లో కొన్ని లిడోకాయిన్ వంటి పదార్థాలను కలిగి ఉన్నాయని లేబుల్ చేయబడ్డాయి. ఇవి ఓవర్-ది-కౌంటర్ అంటే నొప్పి నివారణ ఉత్పత్తుల కోసం అనుమతించిన దానికంటే ఎక్కువ సాంద్రతలలో లిడోకాయిన్ వంటి పదార్థాలు ఉన్నట్లు తాము గుర్తించినట్లు చెప్పారు. డ్రగ్స్ కోసం కొత్త మార్కెటింగ్ కోడ్ "కొన్ని కాస్మెటిక్ చికిత్స చేసే సమయంలో ఈ ఉత్పత్తుల్లో క్రమరహిత హృదయ స్పందన, మూర్ఛ వంటి వ్యాధులకు కారకులుగా మారవచ్చు అని పేర్కొన్నారు. అంతేకాదు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కూడా కలుగుతున్నాయని తాము గుర్తించినట్లు.. ఈ ఉత్పత్తులు తీసుకుంటున్న వినియోగదారుడు తీసుకునే ఆహార పదార్థాలతో కూడా సంకర్షణ చెందుతాయి, "అని పేర్కొంది. "ఈ ఉత్పత్తులు వినియోగదారులకు ఆమోదయోగ్యంకాని నష్టాలను కలిగిస్తున్నాయని.. కనుక మార్కెట్లో వీటి అమ్మకాలపై నిషేధం విధించినట్లు జిల్ ఫర్మాన్, సెంటర్‌లో కంప్లైయన్స్ ఆఫీసర్స్ డైరెక్టర్ అన్నారు. గత దశాబ్దంలో ఇలాంటి ఉత్పత్తుల గురించి వినియోగదారులకు హెచ్చరికలు చేసినప్పటికీ, ఏజెన్సీ ఆన్‌లైన్ , రిటైల్ స్టోర్‌ల్లో అందుబాటులో ఉంచుతూ ప్రమాదకరమైన ఉత్పత్తులను అమ్మకాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. డుచెన్ మస్కులర్ డిస్ట్రోఫీకి స్టెరాయిడ్ ఉపయోగించని చికిత్సకు ఆమోదం తెలిపింది. అంతేకాదు ఈ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో లేదా ఉత్పత్తులు చట్టాన్ని ఉల్లంఘించలేదని తాము భావిస్తున్నట్లు వివరిస్తూ అందుకు తగిన సమాచారాన్ని అందించాలని.. తాము ఇచ్చిన నోటీసు అందుకున్న 15 రోజులలోపు ఈ కంపెనీ యాజమాన్యం ప్రతిస్పందించాలని కంపెనీలను కోరింది. ఇప్పటికే ఉత్పత్తి చేసిన మెడిసిన్స్ ను స్వాధీనం చేసుకోవడం లేదా ఉల్లంఘించే ఉత్పత్తుల తయారీని, పంపిణీని నిలిపివేయాలని సదరు కంపెనీలను కోరుతోంది. అంతేకాదు ఇందుకు సంబంధించిన కోర్టు ఆర్డర్‌తో సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మైక్రోడెర్మాబ్రేషన్ ఉత్పత్తులనులోకి ప్రవేశించకుండా, వినియోగదారుల వద్దకు చేరకుండా ఆపడానికి ఈ కంపెనీలలో కొన్నింటిని హిట్ లిస్ట్ లో ఉంచినట్లు పేర్కొంది.



## ఉదయాన్నే పరగడుపున ఈ డ్రింక్ తాగితే అనేక వ్యాధులు పరార్.. అద్భుతమైన హోమ్ రెమిడీస్



ప్రస్తుతం చాలా మందిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. కొన్ని హోమ్ రెమీడిస్ పాటించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అయితే ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తాగినట్లయితే శరీరంలోని కొన్ని సమస్యలు తొలగిపోతాయి. అల్లం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. అన్ని వేళలా మందులు తీసుకునే బదులు, మీరు వంటగదిలోని కొన్ని వస్తువులపై ఆధారపడవచ్చు. అటువంటి పదార్థాలలో ఒకటి అల్లం. అల్లం అనేక పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉన్నాయి. ఇందులో క్రోమియం, విటమిన్ సి, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ కూడా ఉన్నాయి. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడగలదు. మీరు టాన్సిల్ సమస్యలతో బాధపడుతుంటే మీకు అల్లం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. గొంతు నొప్పి నుండి టాన్సిలైటిస్ వరకు అన్నింటి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్ గుణాలు ఉన్నాయి. అలాగే ఇవన్నీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అల్లం రసం కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో అల్లం రసం తాగడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం రసం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మేలు చేస్తుంది.ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా అల్లం రసం కలపండి. క్రమం తప్పకుండా తాగాలి. అప్పుడు తేడా మీకే అర్థమవుతుంది. మీరు రోజంతా చాలా ఉల్లాసంగా ఉండగలరు. అయితే మీరు నిద్రలేచి, ఖాళీ కడుపుతో ఈ అల్లం నీటిని తాగితే, మీరు కేవలం కొన్నింటితో బరువు తగ్గవచ్చు. అందుకే ఈరోజు నుండే అలవాటు చేసుకోండి. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. వీటిని అనుసరించే ముందు వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# డయాబెటిస్ ఎన్ని రకాలు..

## ఎలా సంభవిస్తుంది? నివారణ చర్యలు ఏమిటి?



డయాబెటిస్ చాలా సాధారణ సమస్యగా మారుతోంది. నేడు ప్రతి ఇంట్లో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. భారతదేశంలో ఈ సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు యువత చిన్న వయస్సులోనే ఈ వ్యాధికి గురవుతున్నారు. డయాబెటిస్ అనేది చాలా తీవ్రమైన సమస్య. ఇది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదల కారణంగా సంభవిస్తుంది. దానిని నియంత్రించకపోతే అది క్రమంగా శరీరంలోని ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రకారం, 2030 నాటికి భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రెట్టింపు అవుతుంది. మధుమేహం రావడానికి గల కారణాలను, దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం. మధుమేహం అంటే ఏమిటి? శరీరంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగినప్పుడు ఈ సమస్యను డయాబెటిస్ అంటారు. వాస్తవానికి, శరీరంలోని రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించే పని ఇన్సులిన్ ద్వారా జరుగుతుంది. ఇది ప్యాంక్రియాస్‌లో ఉత్పత్తి అవుతుంది. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి అయిన తర్వాత రక్తంలో ఉండే గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. కానీ కొన్ని కారణాల వల్ల క్లోమం తగినంత పరిమాణంలో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోయినప్పుడు, శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరిగి మధుమేహం సమస్య ప్రారంభమవుతుంది. మధుమేహం రకాలు మధుమేహం ప్రధానంగా రెండు రకాలుగా విభజించబడింది: టైప్-1, టైప్-2 మధుమేహం. ప్యాంక్రియాస్‌లో ఏదైనా లోపం కారణంగా చిన్నతనం నుండి ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు, పిల్లవాడు టైప్-1 డయాబెటిస్‌కు గురవుతాడు. అతని శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేకపోవటం వలన అతని జీవితాంతం ఇన్సులిన్ ఇవ్వబడుతుంది. టైప్-2 మధుమేహం మన అనారోగ్య జీవనశైలి కారణంగా వయస్సు పెరిగేకొద్దీ వస్తుంది. కానీ ఈ రోజుల్లో యువత అనారోగ్య జీవనశైలి చిన్న వయస్సులోనే టైప్-2 డయాబెటిస్‌కు కారణం అవుతోంది. టైప్ 2 డయాబెటిస్‌కు కారణాలు అనారోగ్య జీవనశైలి ఒత్తిడి బయట జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం క్రమరహిత జీవనశైలి తక్కువ శారీరక శ్రమ ఊబకాయం మధుమేహం నివారణ జీవనశైలి మెరుగుదల ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవడం ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, సీజనల్ పండ్లను తీసుకోవడం తగినంత నీరు తాగడం ఒత్తిడిని తగ్గించండి శారీరకంగా చురుకుగా ఉండటం రోజూ అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయడం స్థూలకాయాన్ని నియంత్రిస్తుంది కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి వ్యాధులను నివారించడం బయట జంక్, ఫాస్ట్ ఫుడ్ తక్కువగా తినండి

## బీర్ తాగితే ఒంటికి చలువ చేస్తుందా..? కిడ్నీలో రాళ్లు కరుగుతాయా?



ఎండాకాలం వస్తే మద్యం ప్రియులు బీర్లు తెగ సేవిస్తారు. అదెంటి అంటే.. బీర్ తాగితే ఒంటికి చలవు చేస్తుందని చెబుతారు. కానీ ఇది ఎంతమాత్రం కరెక్ట్ కాదంటున్నారు డాక్టర్లు. అందుకు ఎలాంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవంటున్నారు. అంతేకాదు బీర్ తాగితే గుండెకు మంచిదనే ప్రచారాన్ని కూడా కొట్టి పారేస్తున్నారు. ఇక కొందరు బీర్ తాగడం వల్ల కిడ్నీల్లో రాళ్లు తగ్గుతాయని చాలామంది నమ్ముతారు. ఇది నిజం కాదని నెఫ్రోలాజిస్టులు నొక్కి చెబుతున్నారు. అయితే బీర్ తాగేవారు లావు అవుతారు అనడంలో కొంతమేర వాస్తవం ఉంది. అయితే బరువు పెరిగేందుకు ఇది మంచి పద్ధతి కాదు. ఒక గ్రాము ఆల్కాహాల్ సేవిస్తే 7 కేలరీలు శరీరానికి అందుతాయి. ఈ క్రమంలో బీర్ అధికంగా సేవిస్తే బరువు పెరుగుతారు. ఇక బీర్‌ను తలకు పట్టిస్తే.. షాంపులా వాడితే జుట్టు పెరుగుతుందన్నది మరికొందరి వాదన. జుట్టు కుదుళ్ల నుంచే బలంగా ఉండాలి. జుట్టుకు ఏదైనా రాసుకుంటే పెరుగుతుందనే దాన్ని సైన్స్ విశ్వసించదు అంటున్నారు డాక్టర్లు. ఆల్కాహాల్ కొద్ది మొత్తంలో తీసుకుంటే మంచిదని గతంలో పరిశోధనల్లో తేలింది. అయితే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్.. జనవరిలో విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఎంత మొత్తంలో ఆల్కాహాల్ తీసుకున్నా కూడా అది ఆరోగ్యానికి చేటే అని వెల్లడించింది. ఆల్కాహాల్ సేవనం పలు రకాల క్యాన్సర్లకు కారణం అవుతుంది. అయితే బీర్ కాకుండా ఇతర రకాల ఆల్కాహాల్ తీసుకునే వారికి లివర్ 5 ఏళ్లలో దెబ్బతింటే, బీర్ తాగే వారికి 10 సంవత్సరాల్లో దెబ్బతింటుందని కొందరు డాక్టర్స్ చెబుతున్నారు.



# ఏంటి బెదిరిస్తున్నారా..?

## అభిమానులపై అనుపమ అసహనం

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద నెటిజన్లు చేసే కామెంట్లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఇక బయట హీరోయిన్లు కనిపిస్తే కొంత మంది ఆకతాయిలు హద్దులు దాటుతుంటారు. ఇక హీరో హీరోయిన్లు బయటకు వచ్చే ముందే టైట్ సెక్యూరిటీతో వస్తుంటారు. అందుకే ఈ బౌన్సర్ల కల్చర్ కూడా ఎక్కువగా పెరిగింది. అభిమానం పేరుతో కొంత మంది ఆకతాయిలు చేసే చేష్టలు హద్దులు దాటుతుంటాయి. తాజాగా అనుపమ సింపుల్‌గా ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఇక అనుపమ పరదా మూవీతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుపమ సింపుల్‌గా ఎలాంటి బంధోబస్తు లేకుండా వచ్చేసింది. ఇలా సినిమాలో వాడిన వాహనంతో అనుపమ సినిమాలోని గెటప్‌తోనే ఎంట్రీ ఇచ్చింది. దీంతో అనుపమని అభిమానులు చుట్టు ముట్టేశారు. దీంతో వాహనం ఎక్కువ వేగంగా ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో అనుపమను ఫోటోలు తీసుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం, హాయ్ చెప్పండి.. బాయ్ చెప్పండి అంటూ ఇలా అభిమానులు ఇష్టమొచ్చినట్టుగా ప్రవర్తిస్తూ వచ్చారు. దీంతో అనుపమ నవ్వుతూనే వారి మీద అసహనం వ్యక్తం చేసింది. ఏంటి? బెదిరిస్తున్నారా? హాయ్ చెప్పు.. బాయ్ చెప్పు.. అని బెదిరిస్తున్నారా? అంటూ అనుపమ తన కోపాన్ని ఆపుకుంటూనే నవ్వుతూ కౌంటర్లు వేసింది. ప్రస్తుతం అనుపమ వీడియో అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది. అనుపమకు హిట్లు వచ్చినా, ఫ్లాపు వచ్చినా కూడా గ్రాఫ్ పెరగడం లేదు.. తగ్గడం లేదు. ఎప్పుడూ అదే గ్రాఫ్‌ను మెయింటైన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. కార్తికేయ 2, 18 పేజీస్ అంటూ మంచి హిట్లు వచ్చాయి. అయినా కూడా అనుపమకు అనుకున్న రేంజ్‌లో మళ్లీ సినిమాలు పడలేదు. ఆమె కూడా చాలా సెలెక్టివ్‌గా స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ఈ పరదా మూవీని ఏరికోరి మరీ చేసింది. సుబ్బు పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని అనుపమ పరదా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.





# ఇంకా హార్డ్‌వర్క్ చేయి

## డైరెక్టర్ రవిపూడికి చిరంజీవి సలహా

సినిమాకు బ్లాక్ బస్టర్ సక్సెస్ దక్కడంతో దర్శకుడు అనిల్ రావిపూడి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్‌తోనూ దూసుకు పోతున్నారు. సినిమా విడుదల తర్వాత వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ సినిమా కోసం తాను అనుకున్న నటీనటులను, సాంకేతిక నిపుణులను తీసుకున్నాను. ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం రాలేదని అన్నారు. నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ గారు తనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని, బడ్జెట్ విషయంలో తాను అనుకున్న దానికి వారు ఓకే చెప్పారని అన్నారు. నిర్మాతలు తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వారు ఎన్నో గొప్ప విజయాలను అందుకున్నారు, నాపై వారు చూపించే అభిమానంతో అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు. అనిల్ రావిపూడి తదుపరి సినిమాను మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్న విషయం తెల్సిందే. కనుక సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై మెగాస్టార్ రియాక్షన్ ఏమై ఉంటుంది అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి ఆ విషయమై స్పందిస్తూ... చిరంజీవి గారు ఊర్లో లేరు. ఆయన సినిమా రిజల్ట్ గురించి తెలిసి నాకు మెసేజ్ చేశారు. చాలా సంతోషంగా ఉంది, మన సినిమాకు ఇంకా ఎక్కువ హార్డ్ వర్క్ చేయి అని చెప్పారు. సినిమా చూసి ఉంటే తప్పకుండా ఫోన్ చేసి మరిన్ని విషయాలను ఆయన చెప్పేవారు. ఈ సినిమా ఫలితంతో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని అనిల్ రావిపూడి పేర్కొన్నారు.

# నేను మనీని బ్లాక్‌లో తీసుకోను : వెంకటేష్

2025 సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మొదటి వారం రోజుల్లో రూ.230 కోట్ల వసూళ్లు రాబట్టింది. కేవలం తెలుగులో విడుదల అయ్యి ఈ స్థాయి వసూళ్లు సాధించడం రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. తెలుగులో మాత్రమే విడుదల అయ్యి పాన్ ఇండియా సినిమాల రేంజ్‌లో వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమాకి సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేశారు. దిల్ రాజు ఐటీ రైట్స్ జరుగుతున్న కారణంగా ఈ మీడియా సమావేశంకు హాజరు కాలేదు. హీరోయిన్స్ ఇద్దరూ మొన్నటి వరకు హైదరాబాద్‌లో ఉండి వెళ్లి పోయారు. దాంతో ఈ సక్సెస్ మీట్‌లో హీరో వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ పాలు పాల్గొన్నారు. సినిమా సక్సెస్ నేపథ్యంలో మీడియాతో తమ అనుభవాలను, సంతోషాన్ని పంచుకున్నారు. ఆ సమయంలో రిపోర్టర్స్ పలు ప్రశ్నలను వీరిని అడిగారు. వెంకటేష్ గారితో ఒక రిపోర్టర్... ఐటీ రైడ్స్ గురించి నిర్మాతలతో మాట్లాడిన సమయంలో హీరోలు కనుక తమ పారితోషికంను మొత్తం వైట్ తీసుకుంటే ఏ నిర్మాత బ్లాక్ మనీ ఇవ్వాల్సిన అవసరం లేదు అంటున్నారు.. దీనిపై మీ అభిప్రాయం ఏంట ని ప్రశ్నించారు. అందుకు వెంకటేష్ స్పంది స్తూ.. ఇతర హీరోల విషయం తనకు తెలి యదు కానీ, తాను మాత్రం ఫుల్ వైట్. తీసుకునేది కొంచమే, ఎక్కువ తీసుకోను.. అదీ ఆఫీస్ వాళ్లు తీసుకుంటారు అన్నారు. తాను పారితోషికం ఎక్కువ తీసుకోనని, తీసుకునే కొంత మొత్తాన్ని పూర్తిగా వైట్ మనీగా తీసుకుంటానని వెంకటేష్ క్లియర్‌గా చెప్పుకొచ్చారు. ఈమధ్య కాలంలో యంగ్ స్టార్ హీరోలు వందల కోట్ల పారితోషికాలు అందుకుంటున్న కారణంగా కొంత మొత్తాన్ని బ్లాక్ మనీగా తీసుకుంటారనే టాక్ ఉంది.



# దిల్‌రాజ్ తల్లికి అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు

గత మూడు రోజులుగా టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ సోదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. సోదాల్లో భాగంగా ఇప్పటికే ఐటీ అధికారులు దిల్ రాజుతో పాటు అతడి భార్యను విచారించడంతో పాటు వారి బ్యాంక్ వివరాలను అడిగినట్లు సమాచారం. అయితే గత మూడు రోజులుగా జరుగుతున్న దాడి నేపథ్యంలో దిల్ రాజు తల్లి అస్వస్థతకు గురయ్యింది. దీంతో వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఐటీ శాఖకు సంబంధించిన వెహికిల్‌లోనే ఆమెని హాస్పిటల్‌కు తీసుకెళ్లారు కుటుంబ సభ్యులు. వీరితో పాటు ఐటీ శాఖకు సంబంధించిన మహిళా అధికారి వెళ్లారు. మరోవైపు ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై ఆరాతీస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.



# మరో వెబ్‌సిరిస్‌లో సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత. సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే. యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది. మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.




# వర్మకు అంధేరీ కోర్టు షాక్

## మూడు నెలల జైలుశిక్షతోపాటు రూ.3.72 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు అంధేరీ కోర్టు షాక్ ఇచ్చింది. చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీ మూడు నెలల జైలు శిక్షను విధించింది. అంతే కాకుండా 3.72 లక్షలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసినట్టుగా తెలుస్తోంది. 2018లో మహేష్ చంద్ర మిశ్రా వేసిన ఈ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. మరి వర్మ దీనిపై ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి. గత ఏడేళ్లు కోర్టులో వాదనలు జరుగతూనే ఉన్నాయట. కానీ వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దీంతో ఆగ్రహించిన కోర్టు వర్మకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది. వర్మ ప్రస్తుతం కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే సత్య రీ రిలీజ్ సందర్భంగా వర్మ రియలైజ్ అయ్యాడు. తాను ఇంత గొప్ప సినిమాల్ని తీశానంటే నమ్మబుద్ధి కావడం లేదని, తనకు పరిశ్రమ ఇచ్చిన అవకాశాల్ని ఉపయోగించుకోలేదని, మధ్యలో పిచ్చి పిచ్చి చిత్రాలన్నీ చేశానని వర్మ పశ్చాతాప్పడ్డాడు. ఇక తాను మంచి చిత్రాలే తీస్తానని చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలోనే సిండికేట్ అనే ఓ కొత్త మూవీ గురించి ప్రకటించాడు. టైటిల్‌తో పాటుగా సినిమా కాన్సెప్ట్‌ను కూడా పంచుకున్నాడు. క్రైమ్ ఎప్పుడూ అంత కాదని, రూపం మార్చుకుంటుందని, మనుషులే జంతువుల కంటే క్రూరమైన వాళ్లు అనే కాన్సెప్టులతో సిండికేట్ సినిమా ఉంటుందని వర్మ చెప్పుకొచ్చాడు. చూస్తుంటే మళ్లీ సర్కార్, సత్య రేంజ్‌లో మూవీని వర్మ ప్లాన్ చేసినట్టుగా కనిపిస్తోంది. త్వరలోనే సిండికేట్ కాస్ట్ అండ్ క్రూ గురించి ప్రకటిస్తానని వర్మ తెలిపాడు. మరి వర్మ మాటలు ఇప్పుడు నిర్మాతలు నమ్మే స్థితిలో ఉన్నారా? అసలు వర్మ చిత్రాలు అంటే ఆడియెన్స్ చూస్తారా? అన్నది అనుమానమే. గత కొన్నేళ్లుగా పిచ్చి, అడల్ట్, పనికి రాని చిత్రాలు తీస్తూ వర్మ తన ఇమేజ్‌ను తానే సర్వ నాశనం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ కేసుకు సంబంధించి ట్విట్టర్ వేదికగా స్పందించారు వర్మ. నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను.. ఇది 7 ఏండ్ల క్రితం నాటి విషయం. నా మాజీ ఉద్యోగితో ? 2.38 లక్షల వివాదానికి సంబంధించినది. నా న్యాయవాదులు ఈ ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నారు. కేసు ప్రస్తుతం కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకంటే ఏం చెప్పలేను అంటూ ఆర్జీవీ రాసుకోచ్చాడు.

# డైరెక్టర్ ఓం రమేశ్ కృష్ణ మిస్సింగ్

హైదరాబాద్‌లో మూవీ డైరెక్టర్ ఓం రమేశ్ కృష్ణ అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మియాపూర్‌లోని ఫ్రెండ్స్ కాలనీలో నివాసముంటున్న రమేశ్ కృష్ణ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు రమేశ్ కృష్ణ కోసం వెతికారు. ఎక్కడా కూడా ఆచూకీ లభించకపోవడంతో తన భర్త కనిపించడం లేదంటూ రమేశ్ కృష్ణ భార్య శ్రీదేవి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసింది. తన భర్త ఈ నెల 4న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొంది. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు దర్యాప్తులో భాగంగా ఇండస్ట్రీలో రమేశ్ కృష్ణతో పని చేసిన వారిని, స్నేహితులను విచారిస్తున్నారు.






Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com